తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | సోమవారం, 03 జూన్ 2024 | పేజీల్-12



## దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసిన ఘనుడు కెసిఆర్

### ఆధునిక భారతంలో మరో స్వాతంత్ర్య పోరాటం ఇది ఎక్స్ వేదికగా కేటీఆర్ శుభాకాంక్షలు

హైదరాబాద్,జూన2: దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసుకొని.. దశాబ్దం గడిచిన సందర్భమిదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్(ట్వీటర్) వేదికగా పేర్కొన్నారు. ఆధునిక భారతం కళ్లారా చూసిన మరో స్వాతంత్య్ర పోరాటం తెలంగాణ ఉద్యమం అని అభివర్ణించారు.

మిగతా 2లో..

# గాలి దుమారం బీభత్సం

- హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో భారీ వర్షం
- ఉరుముల , మెరుపులతో కూడిన వర్షం
- పలుచోట్ల ఎగిరిపోయిన ఇళ్ల పై కప్పులు
- ఆంధ్రప్రదేశ్‌ను తాకిన నైరుతి
- మూడురోజుల ముందే ముద్దాడిన రుతుపవనం
- మరో మూడ్రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో విస్తరణ



హైదరాబాద్,జూన2: హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురిసింది. సికింద్రాబాద్ లో ఒక్కసారిగా చల్లబడిన వాతావరణం చల్లబడింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లో ఓ మోస్తారు వర్షం కురిసింది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని మొఖాసిగూడ గ్రామంలో భారీగా ఈదురు గాలులు వీచాయి. దీంతో పలు ఇళ్ల పై కప్పులు ఎగిరిపోయాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో గాలి దుమారం బీభత్సం సృష్టించింది. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద భారీ వృక్షం విరిగిపడింది. ఉరుముల ,మెరుపులతో కూడిన వర్షం పడింది. ఎండవేడిమి, ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరైన ప్రజలకు కొంత ఉపశమనం లభించింది. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఈదురు గాలులు పిడుగులతో కూడిన భారీ వర్షం పడింది. పలు చోట్ల పిడుగు పాటుకు చెట్లు నేలరాలాయి. కాగా.. సాయంత్రం 6 గంటల తరువాత పలు జిల్లాల్లో భారీ వర్షం పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ పేర్కొంది. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉరుములు మెరుపులతో కూడిన వం-షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉందని వెల్లడించింది. 50-60కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలు వీచే అవకాశం ఉంది. ఈ మేరకు ఆయా జిల్లాల అధికారులను అలెర్ట్ చేసినట్లు ఐఎండీ తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, నెల్లూరు జిల్లాల్లో నైరుతి రుతుపవనాలు

మిగతా 14లో..

## పదేళ్ల ఉమ్మడి బంధానికి తెరపడింది

### ఇకపై తెలంగాణకు శాశ్వత రాజధానిగా హైదరాబాద్

హైదరాబాద్,జూన2: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య పదేళ్ల ఉమ్మడి బంధానికి తెరపడింది. ఆంధ్రప్రదేశ్‌ను తెలంగాణ, ఏపీలుగా విభజించిన తర్వాత.. విభజిత ఏపీకి పదేళ్లపాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగుతుందని కేంద్రం ప్రకటించింది. ఈ గడువు ముగిసింది. ఇక నుంచి హైదరాబాద్ తెలంగాణకు శాశ్వత రాజధానిగా కొనసాగుతుంది. దీంతో హైదరాబాద్‌లో విభజన సమస్యలు లేని భవనాలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోనుంది. ఉమ్మడి రాజధానిని పదేళ్లపాటు ప్రకటించినా.. 2016-17లో ఏపీ ప్రభుత్వం అక్కడికి వెళ్లింది.



అయితే, జూన్ 1, 2024 వరకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగింది. హైదరాబాద్‌లోని ఏపీ ప్రభుత్వ సంబంధిత శాఖల పరిధిలోని భవనాలన్నీ తెలంగాణకు చెందుతాయి. కాగా, హైదరాబాద్‌లోని కొన్ని భవనాలను కొంతకాలం కొనసాగించాలని ఏపీ ప్రభుత్వం కోరినట్లు తెలిసింది. అయితే దీనిపై తెలంగాణ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. విభజన చట్టంలో అనేక అంశాలు పెండింగ్ లో ఉన్నందున విభజన చట్టాన్ని సవరించి మరికొంత సమయం ఇవ్వాలని ఏపీ కోరినట్లు సమాచారం. చరిత్రను పరిశీలిస్తే తెలంగాణ ఒకప్పుడు హైదరాబాద్ రాష్ట్రంగా ఉండేది. హైదరాబాద్ రాష్ట్రం 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో విలీనమైంది. ఆ తర్వాత హైదరాబాద్ రాష్ట్రం ఏర్పడింది. 1956లో మద్రాసు నుంచి ఏపీని విడదీసి తెలంగాణలో విలీనం చేసి ఆంధ్ర ప్రదేశ్‌గా ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి తెలంగాణ ప్రజలు ఈ విలీనాన్ని వ్యతిరేకిస్తున్నారు. చివరకు స్వరాష్ట్రాన్ని తిరిగి పొందారు.

## నేడు పాలిసెట్ ఫలితాల విడుదల

హైదరాబాద్,జూన2: పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశానికి ఏటా పరీక్ష నిర్వహిస్తుంటారు. అదే పాలిసెట్. మే 24న పాలిసెట్ రాత పరీక్ష ముగిసింది. ఇటీవలె మూల్యాంకనం కూడా పూర్త అయ్యింది. ప్రస్తుతం, ఈ పరీక్షలకు సంబంధించి ఫలితాలను విడుదల చేసేందుకు సర్వం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ఫలితాల విడుదలకు సంబంధించి వివరాలను అధికారులు వెల్లడించారు. నేడు మధ్యాహ్నం 12 గంటలకు ఐఏఎస్, తెలంగాణ ఎస్‌బీటీఈటీ ఛైర్మన్ శ్రీ బి. వెంకటేషం, ఎస్‌బీటీఈటీ ఎస్.వీ భవన్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్‌లో పాలిసెట్ 2024 ఫలితాలను విడుదల చేయనున్నారు.కాగా.. మే 24న పాలిసెట్ రాత పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మొత్తం 49 పరీక్షా కేంద్రాల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్షను నిర్వహించారు. మహాత్మాగాంధీ

మిగతా 2లో..

## 5% టోల్ ఛార్జిల పెంపు..

న్యూఢిల్లీ,జూన్ 2: పెరిగిన టోల్ ఛార్జీలు జూన్ 3 అర్ధరాత్రి నుండి మార్చి 31, 2025 వరకు దేశవ్యాప్తంగా వర్తిస్తాయని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఉత్తర్వులను జారీ చేసింది.

మిగతా 2లో..




## గ్యాంబ్లింగ్‌లా ఎగ్జిట్ పోల్స్

### ఒక్కో సంస్థ లెక్క ఒక్కోలా ఉంటోంది ఫలితాలపై కేసీఆర్ అసహనం

హైదరాబాద్,జూన2: ఎగ్జిట్ పోల్స్ ఓ గ్యాంబ్లింగ్‌లా తయారయ్యాయని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఒక్కో సంస్థ ఒక్కోలా లెక్కలు చెబుతున్నాయన్నారు. రాజకీయ ఫలితాలు వస్తుంటాయి.. పోతుంటాయి. గెలుపోటములు ఎలా ఉన్నా.. ప్రజాక్షేత్రంలో పనిచేస్తూనే ఉండాలి. ఎగ్జిట్ పోల్స్‌లో భారాసకు 11 స్థానాలు

మిగతా 14లో..



## అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకోసం

# పనిచేస్తాం

మేయిన్ పేజీ తరువాయి..

చాలా గొప్పగా ఉంటాయన.. కొన్ని క్షణాలు బాధగా ఉంటాయని చెప్పారు. అవి ఊహించుకుంటే ఇప్పుడు కూడా దుఃఖం వచ్చేలా ఉందని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆజన్మ తెలంగాణ వాది అని.. ఈ సమయంలో ఆయన్ను స్మరించుకోకుండా ఉండలేమని అన్నారు. 25 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం ఈ గులాబీ జెండాది అని కేసీఆర్ అన్నారు. 'బీఆర్ఎస్ మహావృక్షం. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాక కొంత నైరాశ్యంలో ఉన్నాం. ఆ తర్వాత నేను బస్సు యాత్ర మొదలు పెట్టగానే మళ్లీ అదే గర్జన కనిపించింది. మోకాళ్ల ఎత్తు కూడా లేనోళ్లు ఏదేదో మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ఖతం అయితది అంటున్నారు. వందకు వంద శాతం మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది. రైతు బంధు ఊరికనే ఇవ్వలేదు. స్థిరీకరణ కోసం ఇచ్చాం. చేప పిల్లలు, గొర్రెలు ఇస్తుంటే కూడా అవమానించారు. బీఆర్ఎస్ హయాంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేశాం. ఎన్ని చేసినా కొంత విష గాలి వస్తుంది. ఆ గాలికి జనం కొంత అటు వైపు మొగ్గుచూపారు. గులాబీ జెండా పుట్టిందే తెలంగాణ రక్షణ కోసం. ప్రజలు ఏ పాత్ర ఇస్తే ఆ పాత్రలో పని చేయాలి. కరెంట్ విషయంలో ప్రభుత్వం తీరు బాధాకరం. రైతులకు విత్తనాలు గత పదేళ్లలో సక్రమంగా ఇచ్చాం. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో లైన్లో నిల్చోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ కు 105 అసెంబ్లీ సీట్లు వస్తాయ్. మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ గెలిచాం. నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డి విజయం ఖరారైంది. లోక్ సభ ఎన్నికల్లో ఎన్ని సీట్లు వచ్చినా ఇబ్బంది లేదు. నూతన ఉద్యమ పంథా అవివాహకరించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రజల పరిరక్షణెలి ధ్యేయంగా పనిచేద్దాం.' అని కేసీఆర్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. '1999లో అంతకు ముందు కాలంలో తెలంగాణ అనుభవించిన బాధ ఊహించుకుంటే ఇప్పుడు దుఃఖం వచ్చే పరిస్థితి ఉంది. యావత్ తెలంగాణ కరువులు, వలసలు, కరెంట్ కోతలు, ఆత్మహత్యలు, చేనేత కార్మికుల ఆకలి చావులకు నెలవుగా ఉండేది. సరైన వ్యూహం లేకపోవడం వల్లే 1969 ఉద్యమం విఫలమైంది. 2001లో కాదు. 1999లోనే తెలంగాణ ఉద్యమం ప్రారంభమైంది. ఉద్యమ రూపాలు గుర్తు చేసుకుంటే ఇప్పటికీ ఒళ్లు పులకరిస్తుంది.' అని కెసిఆర్ పేర్కొన్నారు. మన భాష మాట్లాడుతుంటే నవ్వుతారో ఏమో అనుకునే స్థాయి ఆనాడు ఉండేదని కేసీఆర్ అన్నారు. గతంలో తెలంగాణ అనే పదాన్ని పలకవద్దని అప్పటి స్పీకర్ అసెంబ్లీలో అన్నారని.. ఇక్కడి భాష స్వచ్ఛమైన తెలుగు కాదని కొందర హేళన చేశారని గుర్తు చేశారు. 'వలసలు పోతుంటే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులు కనీసం ఆపలేదు. స్ట్రీట్ ఫైట్ కాదు స్టేట్ఫ్ ÷ట్ అయితే చేస్తా అని వచ్చా. మళ్లీ ఉద్యమం నేను మొదలుపెట్టాను. అనేక పోరాటాల తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నాం. పాతాళంలో ఉన్న తెలంగాణను పైకి తీసుకొచ్చాం. పాటతోనే మొత్తం తెలంగాణ చరిత్ర తెలిసేది. చరణంలోనే మొత్తం తెలవాలి. అందుకే తెలంగాణ పాటతో పుట్టింది.' అని అన్నారు. తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్‌ను ఆజన్మ తెలంగాణవాదిగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీర్తించారు. జయశంకర్ సార్ తెలంగాణ గురించి చేసిన పోరాటాలను గుర్తుచేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ భావోద్వేగానికి గురయ్యారు. ఆ రోజుల్లో తెలంగాణ గురించి మాట్లాడుడే కష్టంగా ఉండెనని, నాటి శాసనసభ స్పీకర్ యనమల రామకృష్ణుడు తెలంగాణ అనే పదం ఉపయోగించవద్దని చెప్పారని, వెనుకబడిన ప్రాంతం అనాలని శాసనసభముఖంగా వ్యాఖ్యానించారని కేసీఆర్ గుర్తుచేశారు. జయశంకర్ సార్ గురించి ఇంకా చాలా విషయాలు చెప్పారు.'ఆనాడు నా సలహాదారుగా, సహచరుడిగా రాజీలేని పోరాటం చేసిన వ్యక్తి మాన్యులు ప్రొఫెసర్ జయశంకర్ సార్. అయన అన్ని సందర్భాల్లో నాతోపాటు ఉండేవారు. ఆయన చాలా గొప్పవారు. కఠోరమైన సిద్ధాంతాలను నమ్మే పెద్దలు కూడా ఒక సందర్భం వచ్చిందంటే దాన్ని పక్కనపెట్టి కొన్ని పనులు చేస్తారు. ప్రొఫెసర్ జయశంకర్ గారి గొప్పతనం ఏమిటంటే ఆయన ఆజన్మ తెలంగాణ వాది. 14, 15 ఏళ్లు నేను ఆయనతో కలిసి పనిచేసిన. ఆనేక సందర్భాల్లో ఆయన తెలంగాణ వ్యథల గురించి చెప్పేవారు. ఈ సందర్భంలో ఆయనను స్మరించుకోకుండా నేను ఉండలేను. అలాంటి మనుషులు ప్రపంచంలో అరుదుగా ఉంటారు' అని కేసీఆర్ అన్నారు. మీ ప్రస్థానం ఎలా మొదలైంది సార్ అని జయశంకర్ సార్‌ను అడిగితే.. ఆంధ్రావాళ్లు చేసిన హేళనల గురించి చెప్పారు. నాడు హైదరాబాద్ రాష్ట్రంలో తన బాల్యంలో వరంగల్‌లోని మర్కజి స్కూల్‌లో జరిగిన సంఘటన గురించి చెప్పారు. నాడు ఆ స్కూల్‌లో ఆయన విద్యార్థి. ఆ పాఠశాలకు ఆంధ్రా ప్రాంతం నుంచి అయ్యదేవర కాళేశ్వర్‌రావు లాంటి వాళ్లు వచ్చి తెలంగాణను ఎగతాళి చేసేవారు. తెలంగాణ వాళ్లను ఆంధ్రాతో విలీనానికి మానసికంగా సిద్ధం చేసే ప్రయత్నాలు జరిగాయన్నారు. అలాంటి ప్రయత్నంలో భాగంగానే ఒకసారి అయ్యదేవర కాళేశ్వర్‌రావు మర్కజి స్కూల్‌కు వచ్చి తెలంగాణ భాష గురించి అవమానకరంగా మాట్లాడారని, దాంతో తోటి విద్యార్థులతో కలిసి తాము జై తెలంగాణ నినాదాలు చేశామని, అతనిపై రాళ్లు విసిరామని చెప్పారు. అప్పుడు తమపై లాఠీచార్జి చేశారని తెలిపారు. అదే తెలంగాణ ప్రాంతంలో జరిగిన తొలి లాఠీ చార్జి' అని కేసీఆర్ చెప్పారు. ఆ సంఘటనతో ఆయన తెలంగాణ అస్థిత్వం కోల్పోవద్దని, తెలంగాణ తెలంగాణగనే ఉండాలని నిర్ణయించుకుని పోరాట పంథా ఎంచుకున్నారు. నాటి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి పిలిచి బెదిరించినా జయశంకర్ సార్ బెదరలేదు. పోరాట పంథాను వీడలేదు. అలా అనేక సందర్భాల్లో ఆయన బెదిరింపులను ఎదుర్కొన్నారు. తెలంగాణ కోసం జరిగిన పోరాటాన్ని అణచడం కోసం నాటి ప్రభుత్వాలు చేసిన ఘోరాలు అన్నింటికి ఆయన సాక్షి. 1969 ఉద్యమంలో కూడా చాలా మంది పెద్దలు పోరాటం చేశారు. నల్లగొండ జిల్లాకు చెందిన విజయసింహారెడ్డి తండ్రి కృష్ణారెడ్డి పోరాటంలో అగ్రభాగాన ఉండేవారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి 1969లో ఇక్కడి పాలిటెక్నిక్ కాలేజీలో ఇంజినీరింగ్ విద్యార్థిగా ఉంటూ అనేకసార్లు లాఠీ దెబ్బలు తిని, జైలుకు వెళ్లారు. ఇలా అనేక మంది తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం కొట్లాడింద్రు. వాళ్లందరికి మనం తలెత్తి మొక్కాల్సిందే' అని కేసీఆర్ అన్నారు.

## అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానిక అండ

మేయిన్ పేజీ తరువాయి..

నిలుపుకుంటూ వస్తున్నారు. ఎంబీబీఎస్ చదివిన కిష్టయ్య కుమార్తె ప్రియాంక పీజీ వైద్య విద్య కోసం మరోసారి ఆర్థిక సాయం అందించారు. ఇచ్చిన మాట ప్రకారం



కానిస్టేబుల్ కిష్టయ్య కుమార్తెను గతంలో కేసీఆర్ ఎంబీబీఎస్ చదివించారు. నాడు ఎంబీబీఎస్ పూర్తిచేసుకున్న కిష్టయ్య బిడ్డ ప్రియాంక ఇప్పుడు పీజీ చదువుతున్నది. అందుకు మెడికల్ కాలేజీలో కట్టాల్సిన ఫీజు కోసం అవసరమైన 24 లక్షల రూపాయల చెక్కును ఆదివారం నాడు హైదరాబాద్ నందినగర్‌లోని కిష్టయ్య కుటుంబానికి కేసీఆర్ అందించారు. అనంతరం కిష్టయ్య కుటుంబంతో కలిసి భోజనం చేశారు. అమ్మను కష్టపెట్టకుండా చూసుకోండని కిష్టయ్య పిల్లలకు బాధ్యత గుర్తుచేశారు.

## దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసిన ఘనుడు కెసిఆర్

మొదటిపేజీ తరువాయి..

బక్కపలచని, ఉక్కు సంకల్పం కలిగిన కేసీఆర్ పోరాట ఫలితమిదని చెప్పారు. అమరవీరుల ప్రాణత్యాగాల పునాదులపై ఏర్పడిన కొత్త రాష్ట్రం మనదన్నారు. అన్ని వర్గాలు కొట్లాడి, పోట్లాడి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రమిది. 60 ఏళ్ల విధ్వంస గాయాలను పదేళ్ల వికాసంతో మాన్పేసుకున్న ఘనకీర్తి మనది. పాలన చేతకాదంటూ నొసటితో వెక్కిరించిన వాళ్లే మనసు నిండా ప్రశంసించిన దశాబ్దమిది. తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుందనేలా ఈ దశాబ్ద ప్రయాణం అనితర సాధ్యంగా సాగింది. శతాబ్దంలో సాధ్యంకాని అద్భుతాలను మన తెలంగాణ పదేళ్లలో చేసి చూపింది. నాడు కరవు, రాళ్లురప్పలు, కల్లోలిత తెలంగాణ.. నేడు పచ్చని, సుభిక్షమైన కోటి రతనాల వీణ. ప్రతి ఒక్కరికి తెలంగాణ దశాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు అని కేటీఆర్ పేర్కొన్నారు. 60 ఏండ్ల విధ్వంస గాయాలను.. పదేండ్ల వికాసంతో మాన్పేసుకున్నామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమం మరో స్వాతంత్ర్య పోరాటమని తెలిపారు. బక్కపలచని, ఉక్కు సంకల్పం కలిగిన కేసీఆర్ పోరాట ఫలితమిదని చెప్పారు. అమరుల ప్రాణత్యాగాల పునాదులపై ఏర్పడిన కొత్త రాష్ట్రం మనదన్నారు. శతాబ్దంలో సాధ్యంకాని అద్భుతాలు దశాబ్దంలో అయ్యాయని వెల్లడించారు. తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుందనేలా దశాబ్దం గడిచిందని పేర్కొన్నారు. దేశానికే దిక్సూచిగా తెలంగాణ కొనసాగాలని ఎక్స్ వేదికగా ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ తెలంగాణ దశాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు తెలిపుతూ ట్వీట్ చేశారు. దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసుకొని దశాబ్దం గడిచిన సందర్భమిది. ఆధునిక భారతం కళ్లరా చూసిన మరో స్వాతంత్య్ర పోరాటం మన తెలంగాణ ఉద్యమం. బక్కపలచని, ఉక్కు సంకల్పం కలిగిన కేసీఆర్ పోరాట ఫలితమిది. అమరవీరుల ప్రాణత్యాగాల పునాదులపై ఏర్పడిన కొత్త రాష్ట్రం మనది. సబ్బండ వర్గాలు కొట్లాడి, పొట్లాడి మా రాష్ట్రం మాకంటూ సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రమిది. 60 ఏళ్ల విధ్వంస గాయాలను పదేళ్ల వికాసంతో మాన్పేసుకున్న ఘనకీర్తి మన తెలంగాణది. పాలన చేతకాదంటూ నొసటితో వెక్కిరించిన వాళ్లే మనసు నిండా ప్రశంసించిన దశాబ్దమిది అని అన్నారు.



## 5% టోల్ ఛార్జిల పెంపు..

మొదటిపేజీ తరువాయి..

ఈ అర్ధరాత్రి నుండి దేశవ్యాప్తంగా టోల్‌లు పెరగనున్నాయి. టోల్‌లు సగటున 5 శాతం పెరుగుతాయని తెలిపింది. కొద్ది రోజుల క్రితమే ఛార్జీల పెంపు నిర్ణయం తీసుకున్నా.. ఎన్నికల కారణంగా ఆలస్యమైంది. అయితే సార్వత్రిక ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో ఆదివారం అర్ధరాత్రి నుంచి టోల్ పెంపుదల అమలులోకి రానుంది. ఇక పోతే ఈ నిర్ణయాన్ని జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లగా ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేయాలని ఎన్నికల సంఘం నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాని ఆదేశించింది. టోల్ ధరల సూచీఆధారిత ద్రవ్యోల్బణంలో మార్పులతో ముడిపడి ఉన్న రేట్లను సవరించడానికి వార్షిక కసరత్తులో భాగంగా టోల్ రుసుములో మార్పులను చేయవచ్చు. నేషనల్ హైవే నెట్‌వర్క్‌లో దాదాపు 855 యూజర్ ఫీజు ప్లాజాలు ఉన్నాయి. వీటిపై జాతీయ రహదారుల రుసుము రూల్స్, 2008 ప్రకారం వినియోగదారు రుసుము నిర్ణయిస్తారు. వీటిలో దాదాపు 675 పబ్లిక్ ఫండ్డ్ ఫీజు ప్లాజాలు, అలాగే 180 రాయితీదారులచే నిర్వహించబడేవి ఉన్నాయి.



## నేడు పాలిసెట్ ఫలితాల విడుదల

మొదటిపేజీ తరువాయి..

విశ్వవిద్యాలయం ఆవరణలో టిసిఎస్ సహకారంతో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి అన్ని పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. తెలంగాణ రాష్టంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, విజయవాడ పట్టణాల్లో సైతం పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 31,725 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 27495 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. 4232 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. మూడు విడతలుగా జరగ్గా.. ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు జరిగిన పరీక్షలో 85% మంది , రెండో విడత 12:30 నుండి 2:30 వరకు జరగగా 86%, మూడవ విడత నాలుగు గంటల నుండి 6 గంటల వరకు 88% మంది హాజరయ్యారు. ప్రశ్నాపత్రాల కోడ్ విడుదల అనంతరం పరిశీలనకు వెళ్లిన ఆచార్య లింబాద్రి.. ఆన్లైన్ పరీక్ష విధానాన్ని వివరించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 02 : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ అన్నారు. ఆదివారం రెంజల్ మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరణ చేపట్టారు. రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియా, రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రమేష్ కుమార్, సవిత, మాజీ ఎంపీటీసీ కవిత, ఎంపీటీసీ స్వప్న, సొసైటీ చైర్మన్ ఉద్దీన్, కాంగ్రెస్ నాయకులు ధనుంజయ్, సాయిబాబాగౌడ్, ఇంద్రారెడ్డి, రాములు, మోహన్, సాయిలు, శ్రీనివాస్ గౌడ్, కార్తీక్, వేణు, వెంకట్, కృష్ణ ,సల్మాన్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్లోక పాఠశాలలో సరస్వతి హెూమం

– ఉచిత బీజాక్షర లేఖనం

– శ్రీ వేదభారతిపీఠం బాసర వారి ఆధ్వర్యంలో



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 2. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్లోక ఇన్నోవేటివ్ పాఠశాలలో ఈ రోజు శ్రీ వేద భారతి పీఠం బాసర శ్రీ వేద విద్యానందగిరి స్వామీజీ శిష్య బృందం వారిచే సరస్వతి హెూమము మరియు ఉచిత బీజాక్షర లేఖన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వేద పండితులు శ్రీ విష్ణువర్ధన్ గురూజీ మాట్లాడుతూ బీజాక్షర లేఖనము మాటలు రాని వారికి కూడా మాటలను వచ్చే విధంగా చేస్తుందని,సరస్వతి హెూమం విద్యాభివృద్ధికి,ఉన్నత విద్యను పొందడానికి ఎంతగానో సహకరిస్తుందని అన్నారు.వేదాలు ప్రపంచానికే మూలమని ప్రపంచ దేశాలు సైతం వేదవిద్యను తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉచిత బీజాక్షర లేఖన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జాలిగామ శ్రీకాంత్ స్వప్న,రాములు,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

# జాతీయ జెండా ఎగరవేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 2 ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది అమరుల ప్రాణ త్యాగాల అనంతరం సబ్బండ వర్గాల పోరాట ఫలితంగా సాధించుకున్న తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దుసుకుపోవాలని, దేశంలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో ముందు వుండాలని ఆకాంక్షిస్తూ కామారెడ్డి నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



# కాంగ్రెస్ వల్లే ప్రత్యేక తెలంగాణ సకారం




జూన్ 2 బిచ్కుంద ప్రజా జ్యోతి న్యూస్ కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని స్థానిక మినీ ట్యాంక్ బండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి అమ–రవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు అస్పత్వార్ అశోక్ సెట్ మాట్లాడుతూ%ౌ% తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన ఘనత సోనియామ్మకు దక్కుతుందని కొనియాడారు. కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదని.. సోనియాగాంధీ తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి, పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ బిల్లును ప్రవేశపెట్టి.. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిందని తెలిపారు. సోనియామ్మ త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. 2014లో రాష్ట్రం ఏర్పాటు కోసం ఉవ్వెత్తున సాగుతున్న ఉద్యమ పోరాటం ఎందరో అమరవీరుల త్యాగ ఫలితంను గౌరవించి ఆనాటి ఉద్విగ్నంగా ఉన్న పరిస్థితుల్లో ధైర్యం చేసి ఆనాడు టీఎస్ బిల్లు పాస్ ఆఫ్ చేసి రాష్ట్రాన్ని ప్రకటించిన గణత కాంగ్రెస్ దే నని, తెలంగాన ప్రకటించిన సోనియాగాంధీకి కృతజ్ఞతగా తెలంగాణ ప్రజానీకం గౌరవించాల్సి ఉందని అస్పత్వార్ అశోక్ సెట్ అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాస్వామ్య, ప్రగతిశీల, సామాజిక తెలంగాణ నిర్మాణం జరుగుతుందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం కోసం తెచ్చుకున్న తెలంగాణలో బీఆర్ఎస్ దశాబ్ద పాలనలో ఏ ఒక్కలక్ష్యం నెరవేరలేదని ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధర్పల్లి గంగాధర్, నౌషా నాయక్, శాఖాపూర్ తుకారం, బోగుడమీది సాయిలు, యోగేష్ మంచి వార్, సాయిని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేనివి

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్













కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 2. తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో జాతీయ పతాకావిష్కరణ గావించిన అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం సాగిన మహెూద్యమంలో పాలుపంచుకున్న వారందరికీ అభినందనలు తెలుపుతూ, ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 వసంతాలు పూర్తి చేసుకొని 11 వ వసంతంలోకి అడుగిడుతూ ఉత్సాహ పూరిత వాతావరణంలో వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారి ఆశయాలు, ఆకాంక్షల మేరకు రాష్ట్రాన్ని, జిల్లాను అభివృద్ధి పథంలో పయనించుటలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన శానసభ, లోకసభ ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, సజావుగా నిర్వహించుటలో, అధిక సంఖ్యలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకొనుటలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు అన్ని స్థాయిల ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. అంతకు ముందు పట్టణంలోని హెూసింగ్ బోర్డు కాలనిలో గల అమ–రవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి అమరవీ–రులకు శ్రద్ధాంజలి ఘటించారు. క్యాంపు కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సింధు శర్మ,ట్రైనీ ఎఎస్పీ కాజల్ సింగ్, అదనపు కలెక్టర్లు చంద్ర మోహన్, శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ, వైస్ చైర్ పర్సన్ వనిత, జెడ్పి వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, జిల్లా అధికారులు , ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 2. కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ కార్యాలయంలోని, జెండా ఎగరవేయడం జరిగింది గడ్డం ఇందు ప్రియా మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు మరెన్నో ప్రాణ త్యాగాలు బతుకు కోసం భాష కోసం అలుపెరుగక సాగిన సమరంతో అవతరించిన రాష్ట్ర తెలంగాణ మరియు ఆత్మగౌరవమే ఉద్యమ ఊపిరిగా అసువులు బాసిన అమరుల త్యాగాలను 60 ఏళ్ల ప్రజా పోరాటాన్ని సోనియమ్మ సంకల్పాన్ని స్మరిచ్చుకుంటూ దశాబ్ది కాలాన్ని పూర్తి చేసుకొని నవ శకానికి నంది పలుకుతూ ప్రజలందరికీ తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలోని వైస్ చైర్ పర్సన్ ఉర్దొండ వనిత రవి, మరియు కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు,

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెండా ఆవిష్కరణ



**కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి జూన్ 2** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని గిద్ద గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణా రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవ న ం ధ ర్భ % శీ % గా ప్రధానోద్యాయుడు కన్నయ్య ఆద్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ చేసి, అమరవీరుల త్యాగాలను విద్యార్థులకు తెలియచేయడం జరిగింది. ఇట్టి వేడుకలలో ఉ పాద్యాయులు,ఎంపిటిసి ప్రవీణ్ గౌడ్, గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

# బిజెపి వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైంది

– బిజెపి ఎస్సీ సెల్ డిస్టిక్ ప్రెసిడెంట్ గోనె గంగారం





**జూన్ 2 బిచ్కుంద ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని స్థానిక మినీ ట్యాంక్బండ్ వద్ద బిజెపి కార్యకర్తలు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బిజెపి ఎస్సీ సెల్ డిస్టిక్ ప్రెసిడెంట్ గోనెగంగారం మాట్లాడుతూ ఏ ఒక్కరి పోరాట ఫలితంగా నో లేక ఏ ఒక్క వ్యక్తి ఉద్యమం చేస్తేనో తెలంగాణ రాష్ట్రం రాలేదని వందలాదిమంది విద్యార్థుల ఆత్మ బలిదానాల పునాదుల పైన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. నాటి ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ పార్టీకి 10 ఎంపీలు కూడా లేని సమయంలో పార్లమెంట్లో తెలంగాణ ప్రజల నాలుగు కోట్ల గొంతుకల తరఫున సుష్మా స్వరాజ్ పార్లమెంట్లో నాటి ప్రభుత్వంతో ఒంటరి పోరాటం చేశారని వారు గుర్తు చేశారు.

**కాంగ్రెస్ పార్టీ వల్లే తెలంగాణకు తీవ్ర అన్యాయం**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిర్లక్ష్యం వల్లే 1200 మంది విద్యార్థులు ఆత్మబలిదానం చేసుకున్నారని ఆయన అన్నారు. తెలంగాణ అవతరణ అనేది సుదీర్ఘ పోరాట ఫలితం అని అమరుల త్యాగాల ఫలితం అని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వారి పార్టీ దయాభిక్షగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ప్రచారం చేసుకోవడానికి ఆ పార్టీకి కొంచమైనా సిగ్గుండాలి అంటూ మండిపడ్డారు 1969లో ఎన్నో దశల్లో తెలంగాణ ఉద్యమం సాగింది ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలోనే ఉద్యమం రక్తసిక్తం చేశారు ఇది ఎప్పటికీ మర్చిపోలేనిది మీరు దాచాలనుకున్న దాగని సత్యం అని అలాగే 1952 ముల్కీ ఉద్యమ సమయంలో సిటీ కాలేజ్ దగ్గర పోలీసుల కాల్పుల్లో విద్యార్థులు చనిపోయినది నిజం కాదా అంతటి క్రూరమైన నెత్తుటి చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. 1200 మంది విద్యార్థులు చనిపోవడానికి కారణం అయిన పార్టీ ముల్కీ ఉద్యమ సమయంలో విద్యార్థుల పైన కాల్పులకు పాల్పడిన పార్టీ మేమే తెలంగాణను తీసుకొచ్చాం అని చెప్పుకోవడం సిగ్గుచేటు అంటూ ఆయన తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మల్లికార్జున్ దేశాయ్, బిచ్కుంద మండల ప్రధాన కార్యదర్శి పాంద్రే గణేష్ ఆకుల లాలయ్య, సంతోష్ పటేల్, కలొల్ల హన్మాండ్లు, ఆకాష్, శివాజీ, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా డ్రైవర్‌కు గాయాలు



**గాంధారి మండలం (ప్రజా జ్యోతి) జూన్ 2** మండల కేంద్రంలోని బీర్మల్ తాండా శివారులో గల తన పొలంను దున్నుతున్న భామన్ సురేందర్ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదంలో ట్రాక్టర్ పూర్తిగా ధ్వంసం అయిందని గ్రామస్తులు తెలిపారు. డ్రైవర్ను నిజామాబాద్ లోని ఓ ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్సను అందిస్తున్నారు. డ్రైవర్ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.



# రామారెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ

– ఎంపీపీ దశరథ్ రెడ్డి, ఎంపీఈఓ సవిత రెడ్డి





**కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి జూన్ 2** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల ఎంపీపీ దశరథ్ రెడ్డి ఆధ్వర్యంలో, ఎంపీఓ సవిత రెడ్డి, వారి కార్యాలయ సిబ్బంది. ప్రజా ప్రతినిధులు ,ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ఆయా గ్రామాల తెలంగాణ ఉద్యమకారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ దశరథ్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది తెలంగాణ ఉద్యమకారుల బలిదాన త్యాగ ఫలితమే మనం సాధించుకున్న బంగారు తెలంగాణ ఫలితం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2న జాతీయ జెండా ఆవిష్కరణ చేయాలని ఆదేశాల మే-రకు ఘనంగా పతాకావిష్కరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ బాధితుడికి అందజేత




**మాచారెడ్డి ప్రజాజ్యోతి జూన్ 2.** మాచారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ఆదివారం ఎస్సై మాచారెడ్డి శ్రీనివాస్ రెడ్డి సిఈఐఆర్ ద్వారా ఒక ఫోన్ ను ట్రేస్ చేసి ఫిర్యాది దారుడు అయిన కదారి సాయి కృష్ణ (తండ్రి) సత్తయ్య గ్రామం. గజ్య నాయక్ తండ వారి యొక్క ఫోన్ ను అప్పగించినారు అని తెలిపినారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని మండల ప్రజలకు సూచించారు.

# మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి జూన్ 2** కామారెడ్డి రామారెడ్డి మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో జాతీయ జెండాను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జెండా ఎగరవేయడం జరిగింది. అదేవిధంగా ఆయా గ్రామాలలో జాతీయ జెండాను ఘనంగా ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలలలో, ఆయా పార్టీల నాయకులు పార్టీ కార్యకర్తలతో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించడం జరిగింది. ఈ విధంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడడానికి గల కారణాలను తెలియజేస్తూ యావత్ తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది ఉద్యమకారుల బలిదానాల త్యాగ ఫలితమే ఈరోజు మనం సాధించుకున్న తెలంగాణ. ఈ యొక్క తెలంగాణను ప్రతి ఒక్క తెలంగాణ పౌరుడు చెప్పుకోవాల్సిన, గర్వించదగ్గ విషయమని తెలంగాణలో ఎంతో మంది అమరవీరులు వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాట ప్రతిఫలం మనం నివృత్తి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అధికారులు, అనధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# తాడ్వాయి ఎమ్మార్వో కార్యాలయంలో జాతీయ పథకావిష్కరణ

**కామారెడ్డి జిల్లా తాడ్వాయి జూన్ 2 (ప్రజా జ్యోతి):-** తాడ్వాయి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల ఎమ్మార్వో రహీముద్దీన్ ఆధ్వర్యంలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది తెలంగాణ ఉ ద్యమకారుల బలిధాన త్యాగ ఫలితమే మనం సాధించుకున్న బంగారు తెలంగాణ ఫలితం అని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది తెలంగాణ ఉద్యమకారుల బలిధాన త్యాగ ఫలితమే మనం సాధించుకున్న బంగారు తెలంగాణ ఫలితం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2న జాతీయ జెండా ఆవిష్కరణ చేయాలని ఆదేశాల మేరకు ఘనంగా పథకావిష్కరణ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం





**అల్లాదుర్గం జూన్ 02 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అల్లాదుర్గం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రభుత్వ కార్యాలయం లు, వివిధ పార్టీ ఆఫీసుల ముందు జాతీయ జెండాలు ఎగరవేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు తాసిల్దార్ సతీష్ కుమార్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ అనిల్ కుమార్ రెడ్డి, ఈజీఎస్ ఆఫీసు వద్ద ఎంపీడీవో శంకర్, సిఐ కార్యాలయం వద్ద సీఐ రేణుక, పోలీస్ స్టేషన్లో ఎస్సై ప్రవీణ్ రెడ్డి, పంచాయతీరాజ్ సబ్ డివిజన్ వద్ద డిఇ శ్రీనివాస్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ అశ్విని జాతీయ జెండా ఆవిష్కరించారు.

**బిజెపి కార్యాలయంలో ఘనంగా వేడుకలు**

మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం, మండల పార్టీ అధ్యక్షులు యాదగిరిలు మాట్లాడు తు ఎందరు త్యాగ వీరులు, అమరుల త్యాగఫలం, తెలంగాణ ప్రజల పోరాట పటిమ వల్ల స్వరాష్ట్రం సిద్ధించిందని, అమ-రవీరుల త్యాగాలు మరవలేనివి అన్నారు. బిజెపి పార్టీ తెలంగాణ కోసం ఎప్పుడు ముందు వరుసలో ఉందని చిన్నమ్మ సుష్మా స్వరాజ్ పార్లమెంటులో తెలంగాణ కోసం పోరాడిందని కేంద్ర బిజెపి పార్టీ సహకారంతో తెలంగాణ సిద్ధించిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాలరాములు, సాయిలు గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వసంత,ఉపాధ్యక్షులు నరేష్, రమేష్, గోపాల్, సదానందం, భూమయ్య, భీమ్లాల్, నారాయణ, శక్తి కేంద్ర ఇన్చార్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు తదితరులున్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**చిన్నకోడూర్ ,జూన్ 2 ( ప్రజా జ్యోతి):** మండల పరిధి చంద్లాలాపూర్ గ్రామంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు సూరగోని శేఖర్ గౌడ్ జెండా ఎగరవేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రావడం ముఖ్యంగా అమ-రవీరుల త్యాగఫలమే అని కొనియాడారు. అనంతరం జెండా ఎగరవేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు మాతంగి నాగరాజు, బిజెపి మండల ఉపాధ్యక్షులు పరుశరాములు, ప్రధాన కార్యదర్శి మహేష్, నాయకులు రమేష్, పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో బిజెపి పాత్ర కీలకం

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు లో భారతీయ జనతా పార్టీ కీలక పాత్ర పోషించిందని బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం పార్టీ కార్యాలయం వద్ద బిజెపి శ్రేణులతో కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం ఏర్పడి పదేండ్లు అవుతున్న ప్రజల ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదని అన్నారు. రాష్టం ఏర్పాటుకు తెలంగాణ చిన్నమ్మగా పేరు పొందిన దివంగత సుష్మా స్వరాజ్ ఎంతగానో కృషి చేశారని అన్నారు. తెలంగాణ ఏర్పాటు క్రెడిట్ ఏ ఒక్కరిది కాదని సకల జనులు సమిష్టిగా పోరాడితే సిద్ధించిందని అన్నారు. రాష్ట్రం ఏర్పాటు కోసం జరిగిన నిరసనలో ప్రాణ త్యాగం చేసిన మొదటి అమరవీరుడు శ్రీకాంత్ చారి అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా 1200 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ పోరుయాత్రలో భాగంగా అప్పటి రాష్ట్ర అధ్యక్షుడు గా ఉన్న కిషన్ రెడ్డి 3,500 కిలోమీటర్ల యాత్ర చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేశారని గుర్తు కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉపేందర్ రావు, కోడూరి నరేష్, శివకుమార్, తోడుపునూరి వెంకటేశం, గోనె మార్కండేయులు, దినేష్, హనుమంతరావు, భాష శ్రీకాంత్, సురేష్, సునీల్, శ్రీనివాస్, సంతోష్, నవీన్ రెడ్డి, హేమంత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**చేర్యాల ప్రజాజ్యోతి :** చేర్యాల పట్టణ కేంద్రం లో జనగామ డి సి సి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ జరిపారు. ఆవిష్కరణ అనంతరం తొలి దశ మలిదశ ఉద్యమకారులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చేర్యాల పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, మండల అధ్యక్షులు కొమ్ము రవి, కౌన్సిలర్లు చెవిటి లింగం, యాదగిరి, సంజీవులు, ఆడేపు నరేందర్, సోషల్ మీడియా మండల్ అధ్యక్షులు అందె నాని ,టౌన్ సోషల్ మీడియా ఎండి నవాజ్ ,పూర్మ ఆగం రెడ్డి, ఉపేందర్ రావు ,అంబటి నరసయ్య, ఎండి జహురుద్దీ ,అంబటి అంజయ్య, మద్దూర్ లక్ష్మయ్య, దూడం అంజయ్య, ఎండి ఖాజా, మహిపాల్,సన్నీ ,ముస్త్యాల కిష్టయ్య, ఆడేపు చంద్రయ్య పాల్గొన్నారు.

# అమరుల త్యాగ ఫలితమే నేటి తెలంగాణ

– సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** ఎంతోమంది అమరవీరుల పోరాటము, వారి త్యాగ ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రమని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. ఆదివారం రోజున సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఎడ్ల గురువారెడ్డి భవన్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆయన సిపిఐ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 10 సంవత్సరాలు పూర్తయినదని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నీళ్లు,నిధులు,నియామకాల కోసం జరిగిందని,తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సకల జనులు ఉద్యమించారని,1200 అమరులు తమ ప్రాణాలను త్యాగం చేసారని,వారి త్యాగ ఫలితమే నేటి తెలంగాణ అని అన్నారు.. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 23 జిల్లాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయాలని పోరాటం నిర్వహించిన ఏకైక పార్టీ సిపిఐనే అని గుర్తు చేశారు.. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రజలకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయకపోవడంతోనే ఈ మధ్య జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడ్డదని ఇప్పటికైనా పాలక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కారం చేయాల్సినటువంటి బాధ్యత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ఉన్నదని,అదే విధంగా అమరుల ఆకాంక్షలను నెరవేర్చాలని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టాపురం లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్, జిల్లా నాయకులు జేరిపోతుల జనార్ధన్, పిట్ల మల్లేశం, కర్నాల చంద్రం, వేల్పుల ప్రసన్నకుమార్,కనకయ్య,రాజు, శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

# సోనియా గాంధీ చిత్రపటానికి పాల అభిషేకం



**చిన్నకోడూర్ ,జూన్ 2 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించరు. ముఖ్య అతిథిగా డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ పాల్గొని జాతీయ జెండా ఎగరవేశారు. నాలుగున్నరా కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరస్తూ తెలంగాణ రాష్ట్రము ఇచ్చిన తల్లి సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో దశబ్దల తెలంగానా ప్రజల కల నెరవేరస్తూ ఆనాడు రాష్ట్రం ఇస్తే రెండు రాష్ట్రల్లో అధికారం కోల్పోతుంది. తెలిసి కూడా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత తల్లి సోనియా గాంధీకే దక్కుతుందన్నారు. ఇప్పుడు రాష్ట్రం లో కూడా తెలంగాణ ప్రజల అభివృద్ధి లక్షంగా సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు సుభిక్షమైన ప్రజాపాలనా అందిస్తున్నారన్నారు, కాంగ్రెస్ పార్టీ తోనే సబ్బండా వర్గాలకు మేలు జరుగుతుంది. అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ అడ్వకేట్ ప్రవీణ్,మండల ఉప అధ్యక్షులు సంధబోయిన పర్శరాం, సెక్రటరీ కోరిమి రాజు,ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల రాజేష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోగోటుకున్న ఫోన్ తిరిగి బాధితునికి అప్పగించిన రాయపోల్ ఎస్సై రఘుపతి




**రాయపోల్, జూన్ 02 ప్రజా జ్యోతి:** పోగోట్టుకున్న ఫోన్ ఆధునథమైన టెక్నాలజీ ఉపయోగించి బాధితునికి ఆదివారం రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి అందజేశారు. వివరాలోకి వెళితె మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కిచ్చిగారి ఆశోక్ తన స్వగ్రమం నుంచి రాయపోల్ మండల కేంద్రానికి రాగ మార్గ మద్యలో తన ఫోన్ పడిపోయింది. దీంతో ఆశోక్ రాయపోల్ పోలీసులను అశ్రయించి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు ఆదునాథమైన సీనియర్ టెక్నలజీని ఉపయోగించి అట్టి సెల్ ఫోన్ రికవరీ చేసి ఫిర్యాదు దారునికి అందజేశారు. పోలీసుల సేవల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారి కృషిని అభినందిస్తున్నారు. ఈసందర్భంగా ఎస్ఐ రఘుపతి మాట్లాడుతూ సెల్ ఫోన్ పోయిన వారు మీసేవలో దరఖాస్తు చేసి పోలీస్టేషన్లో దరఖాస్తు ఇస్తే విచారణ జరిపి వెంటనే సెల్ఫోన్ అందే విధంగా కృషి చేస్తామన్నారు. సెల్ ఫోన్ వాడతున్న వారు జాగ్రత్తగా ఉండాలని వాహనాలు నడిపేటప్పుడు సెల్ఫోన్ మాట్లాడవద్దని అన్నారు ప్రజల కోసం పోలీసులు పని చేస్తున్నారని ప్రజలు కుడా శాంతి భద్రతల పరిరక్షణ కోసం సహకరం అందించాలన్నారు.

## కొండపాకలో ఘనంగా దశాబ్ది సంబరాలు



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం దిగ్విజయంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకుందని ఎంతోమంది వీరుల ప్రాణత్యాగ ఫలమే నేటి ఈ తెలంగాణ రాష్ట్రమని కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కొండపాక మండల కేంద్రంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జనగణమన గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేస్తే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, కానీ కొంతమంది అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మను, కాంగ్రెస్ పార్టీని ఈ ప్రాంత ప్రజలు చిరకాలం గుర్తుపెట్టుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండపాక ఎంపీపీ మంచాల అనసూయ కనకరాములు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశం,యువజన అధ్యక్షులు పర్శరాములు, కొండపాక మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు చింతల సాయిబాబాగౌడ్ , మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షురాలు చిట్టి మాధురి దేవేందర్ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మి, ఎంపీటీసీ అంజనేయులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మెరుగు ప్రభాస్, గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధి రమేష్, మాజీ ఉప్ప సర్పంచ్ భాస్కర్, సీనియర్ నాయకులు హెూటల్ రాజు, ఎర్పుల మల్లేశం, నారాయణ,రాసుల శ్రీనివాస్, పెద్దఅంకుల శ్రీకాంత్, నర్సింలు, రాజు, వివిధ గ్రామాల అధ్యక్షులు, తాళ్లపల్లి అంజనేయులు, సిద్దులు, చుక్క యాదయ్య,రాజు, నాగరాజు, వెంకటేశం, గంగాధార్, కనకరావు, మాజీ ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

## అమరుల త్యాగమే తెలంగాణ రాష్ట్రం



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** అమరుల త్యాగాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని అందుకే తెలంగాణ రాజముద్ర లో అమరవీరుల స్తూపం చిహ్నాన్ని పెట్టడం జరుగుతోందని కొండపాక మండల ఎంపీపీ మంచాల అనసూయ కనక రాములు అన్నారు. తెలంగాణ ఏర్పడి విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తయినందున కొండపాక మండల కేంద్రంలోని ఐఓసీ బిల్డింగ్ ముందు వారు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం దాదాపు 1200 మంది ప్రాణాలను త్యాగం చేశారని, అమరుల కుటుంబాలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క అమరుడి కుటుంబాన్ని ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశం, యువజన అధ్యక్షులు పర్శరాములు, కొండపాక మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు చింతల సాయిబాబాగౌడ్, మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షురాలు చిట్టి మాధురి దేవేందర్ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మి, ఎంపీటీసీ అంజనేయులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మెరుగు ప్రభాస్, గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధి రమేష్, మాజీ ఉప్ప సర్పంచ్ భాస్కర్, సీనియర్ నాయకులు హెూటల్ రాజు, ఎర్పుల మల్లేశం, నారాయణ, రాసుల శ్రీనివాస్, పెద్దంకుల శ్రీకాంత్, నర్సింలు, రాజు, వివిధ గ్రామాల అధ్యక్షులు, తాళ్లపల్లి అంజనేయులు, సిద్దులు, చుక్క యాదయ్య,రాజు, నాగరాజు, వెంకటేశం, గంగాధార్, కనకరావు, మాజీ ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా దశాబ్ది సంబురాలు



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :** తెలంగాణ జాతిపిత, మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పిలుపు మేరకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం కొండపాక మండలంలోని 15 గ్రామాలలో ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నేతలు జెండా ఆవిష్కరించారు. అనంతరం ఉదయం 10 గంటలకు కొండపాక మండల కేంద్రంలో పార్టీ జెండాతో పాటు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జాగృతి కార్యదర్శి అనంతుల ప్రశాంత్, రైతుబంధు సమితి మండల మాజీ కోఆర్డినేటర్ దు–ర్గయ్య, మాజీ ఎంపీపీ బొద్దుల కనకయ్య, రాధా కిషన్ రెడ్డి తోపాటు మాజీ సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాయపోల్



**రాయపోల్ జూన్ 2 ప్రజాజ్యోతి** 61 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేయడమే కాకుండా తెలంగాణ ను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీర నగర్ స్వామి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ను సాకారం చేయడంతో పాటు సంక్షేమం లో దేశానికి ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్ కె దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నూతన పంచాయతీ రాజ్ చట్టం తీసుకువొచ్చిన కేసీఆర్ వాటికి ప్రత్యేక నిధులు కేటాయించి వాటి బలోపేతం కోసం కృషి చేయడం జరిగిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ ద్వారా చెరువు కుంటలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. సాగునీటి సౌకర్యం, మిషన్ భగీరథ, 24గంటల కరెంట్, రైతు బంధు, రైతు బీమా పథకాలతో గ్రామాల్లో పచ్చని పంట పొలాలతో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడిందన్నారు.

## రాష్ట్ర ఆవిర్బవ వేడుకలు




**తోగుట జూన్02( ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్రఆవిర్భావ వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతు 60 ఏళ్ళ గోస.తెలంగాణ ఆకాంక్షని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ అగ్రనేత్రి శ్రీమతి సోనియాగాంధీ గారిదిని నేటికీ 11సంవత్సరాలు రాష్ట్రం ఏర్పాటు జరిగింది.తెలంగాణ రాష్ట్రని ఇచ్చింది కాంగ్రెస్ తెచ్చింది కాంగ్రెస్ అన్నారు .ఈ కార్యక్రంలో ఎంపీపీ గంధారి లతనరేందర్ రెడ్డి. నాయకులు గంటరవి. యెన్నం భుపాల్ రెడ్డి. మహిపాల్ రెడ్డి. లింగాలకృష్ణ. పి వెంకటేష్. చిక్కుడు ఉపలయ్య. స్వామి మాష్టికనకయ్య బెజ్జమైనరాములు. మిద్దె సంతోష్. నారాయణ. జీడిపల్లి స్వామి. చిప్ప భాస్కర్. సుధాకర్ రెడ్డి. సతయ్య.కొండల్ రెడ్డి. కొత్తపల్లి బాను. కిషన్. నరేష్. మల్లయ్య. శ్రీకాంత్.పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర దినోత్సవ వేడుకలు



**రాయపోల్ జూన్ 2 ప్రజా జ్యోతి:** అమర వీరుల త్యాగఫలం, ఉద్యమ పోరాటాల ద్వారానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తే రాయపోల్ మండలంలో మాత్రం నామమాత్రంగా కలతప్పినట్లుగా నిర్వహించారు. రాయపోల్ మండలంలో జాతీయ జెండా ఎగురవేసి రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రాయపోల్ మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ షేక్ రఘుపతి, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దివ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. మహారాజ్, ఐకెపి కార్యాలయంలో ఏటీఎం ప్రసాద్ రావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్, కేజీబీవీ పాఠశాలలో ఎస్వో సుగంధ లత, గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఎంపీడీవో బాలయ్య, మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు జాతీయ జెండాలను ఎగురవేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు తెలంగాణ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేసి 60 సంవత్సరాలు తెలంగాణ ప్రాంతాన్ని అణచివేతకు దోపిడికి గురి చేసిన ఆంధ్ర పాలకుల నుండి విముక్తి చెందడం కోసం ఎంతో మంది అమరుల త్యాగం ఎన్నో పోరాటాలు బలిదానాలు ఉన్నాయని వారందరి త్యాగఫలమే నేడు తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది అన్నారు. అవమానాలు, అసమానతలను అంతం చేస్తూ ఆత్మగౌరవ పోరాటమే ఊపిరిగా ఎంతోమంది అసువులు బాసిన అమరవీ-రుల సాక్షిగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమపాలలో ప్రవేశపెడుతూ ముందుకు సాగాలన్నారు. ఇలా ఉండగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో మండల స్థాయి అధికారులు పాల్గొనకపోవడం విడ్డూరం. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్ అహ్మద్ ఎంపీడీవో బాలయ్య, ఎంపీవో లక్ష్మీనారాయణ, సీనియర్ అసిస్టెంట్ ముత్తాబ్ బలి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్ సీసీలు కిష్టయ్య, ప్రవీణ్, రవీందర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం



**తోగుట జూన్ 02 ( ప్రజా జ్యోతి).** తెలంగాణ అమ-రవీరుల త్యాగ ఫలితమేతెలంగాణ రాష్ట్రంని తోగుట ఎంపీపీ గంధారి లతనరేందర్ రెడ్డి అన్నారు ఆదివారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భగా జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భగా వారు మాట్లాడుతు 60 ఏళ్ళ గోస.తెలంగాణ ఆకాంక్షని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ అగ్రనేత్రి శ్రీమతి సోనియాగాంధీ గారిదిని నేటికీ 11సంవత్సరాలు రాష్ట్రం ఏర్పాటు జరిగింది.తెలంగాణ రాష్ట్రని ఇచ్చింది కాంగ్రెస్ తెచ్చింది కాంగ్రెస్ అన్నారు . ఈ కార్యక్రంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి వైస్ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జగదేవపూర్, (ప్రజాజ్యోతి):** తీగుల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బీఎస్పీ నాయకులు అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి అందరికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జోడుముంతల నవీన్ మాట్లాడుతూ అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి అందరికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జోడుముంతల నవీన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను ముందుచూపుగా ఆలోచించి బెహన్జీ మాయావతి పార్లమెంట్లో మొదటి %జశీవ% వేసి పూర్తి మద్దతు తెలిపింది అని గుర్తు చేస్తూ బెహన్జీ ప్రధానిగా ఉండి ఉంటే 1400మంది బలి దానాలు ప్రాణ త్యాగాలు జరగకుండా రాజ్యాంగ బద్దంగా శాంతి మార్గంలో తెలంగాణ వచ్చిఉండెది అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో యువ నాయకులు హరిప్రకాశ్, నాగరాజు, అనిల్, పరమేష్, ఆనంద్ పాల్గొన్నారు.



# దౌల్తాబాద్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**దౌల్తాబాద్ రాయపోల్ జూన్ 2 (ప్రజా జ్యోతి):** తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకొని 10 సంవత్సరాల గడిచి 11వ సంవత్సరంలో అడుగు పెడుతున్న విషయం మనందరికీ తెలిసిందే తెలంగాణ రెండవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ సంబరాలను ఘనంగా నిర్వహించాలని రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి కార్యాలయాల ఆవరణలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం అమరులైన అమరవీరులను గుర్తు చేసుకున్నారు. రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన వారి త్యాగానికి వెలకట్టలేమని అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గంగాధర సంధ్య తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ దండు సుజాత, మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి బండి నరసవ్వ, దౌల్తాబాద్ వైద్యశాలలో డాక్టర్ నాగరాజు, ఐకెపి కార్యాలయం ఆవరణలో ఇన్చార్జి ఏపిఎం బోయిన్ బాలరాజ్, తెలంగాణ మోడల్ స్కూల్ లో రాజేందర్, దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సురేష్ రెడ్డి, మహాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమ వెనుకబడిన గురుకుల పాఠశాల (బాలుర) బాబు మహాత్మ జ్యోతిరావు పూలే సాగి సంక్షేమ బాలికల గురుకుల (దుబ్బాక) శేరు పల్లి బందారం గ్రామ శివారులో ప్రిన్సిపాల్ శిరీష, జిల్లా పరిషత్ బాలికల ఉన్నంత పాఠశాల లో ప్రధాన ఉ పాధ్యాయుడు శేషయ్య తోపాటు ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శులు తోపాటు తదితరులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# సిర్గాపూర్ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట జాతీయ పథకావిష్కరణ

**సిర్గాపూర్ జూన్ 02(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఆదివారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తాసిల్దార్ ఉమాశంకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాల, ఐకెపి, అంగన్వాడి కేంద్రాలల్లో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు.



# చికిత్స పొందుతూ గుండె పోటుతో విద్యార్థి మృతి

**సిర్గాపూర్ జూన్ 02(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ గ్రామానికి చెందిన గుర్రపు శ్రీనివాస్ కుమారుడు గుర్రపు బద్రీనాథ్ 17 సం" అనే విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో మృతి చెందాడు. హైదరాబాదులో ఇంటర్ పూర్తి చేసి నీట్ పరీక్ష రాశాడు. వారం రోజుల కిందట అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ.. విష మించడంతో గుండెపోటుకు గురై మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు.



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుక



**మల్కాజిగిరి, జూన్ 2, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం వినాయక్ డివిజన్ లో బీజేపీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వినాయక్ నగర్ చౌరస్తాలో నిర్వ హించిన ఈ కార్యక్రమాని కి డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హజరై జాతీయ జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటం ఈ నాటిది కాద ని తొలి, మలి దశ ఉద్య మంలో ఎందరో అమ-రులై నారన్నారు. స్వరాష్ట్రం ఏర్పాటు అనేది 60 ఏళ్ళ తెలంగాణ ప్రజల ఆకాంక్ష అన్నారు. ఇది గుర్తించిన బీజేపీ అధిష్టానం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కు తన వంతు సంపూర్ణ సహకారాన్ని అంద చేసిందని ఆనాటి రోజులు స్మరించుకున్నా రు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు,కార్యకర్తలకు ,డివిజన్ ప్రజలకు కార్పొరే టర్ తెలంగాణ రాష్ట్ర అవ తరణ దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజిగిరి సర్కిల్ అధ్యక్షుడు డీఎన్ వెంక టేష్, ఓబీసీ జిల్లా అధ్య క్షుడు మంగేష్ కుమార్, మాజీ కౌన్సిలర్ జిల్లెల రాము యాదవ్,వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, నాయకులు నరేష్, సాయిసురేష్ , గోపాల్, శ్రీకాంత్, భజ రంగ్, జగదీష్ చారీ, అజయ్, మహేష్,రాజేష్, ధనరాజ్ తది తరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో తెలంగాణ ఉద్యమ కారులకు సన్మానం

– సోనియా గాంధీ దయతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు

– మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు





**మల్కాజిగిరి, జూన్ 2, (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ దయతోనే తెలం గాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని మల్కా జిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్స వం సందర్భంగా ఆదివా రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో మల్కాజిగిరి చౌర స్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హజరై జాతీయ జెండాను ఆవి ష్కరించారు. ఈ సంద ర్భంగా సోనియా గాంధీ చిత్ర పటానికి ఆయన పాలాభి షేకం చేశారు. అనంతరం హన్మంతరావు మాట్లాడుతూ..,ఎందరో అమర వీరుల పోరాటం, ప్రాణ త్యాగం నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అన్నారు. తెలంగాణ తల్లి సోనియాగాంధీ తలుచుకుంటేనే నేడు స్వరా ష్ట్రం సిద్ధించిందని తెలిపా రు. అనంతరం ఉద్యమ కారులు రాందాస్ సంతోష్ ముదిరాజ్, మోతే సాయి కుమార్, కొలుముల లక్ష్మణరావు, చంద్రశేఖర్, నయీమ్ ఖాన్, మోహన్ రెడ్డి, రఘుయాదవ్, లతా చంద్రకాంత్, అరుణ్, ములుగు శీను, పార్థ సారథి, రాజు, ఇస్త్రారి, శంకర్, కృష్ణంరాజుతో పాటు పలువురు ఉద్య మకారులను శాలువా లతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై. ప్రేమ్ కు మార్, బి బ్లాక్ అధ్యక్షు డు, వెంకటేశ్ యాదవ్, జి ఎన్ వీ సతీష్ కుమార్, ఎస్ఆర్ ప్రసాద్, బి కే శ్రీని వాస్, పిట్టల శ్రీనివాస్, కొండగౌడ్, నరేందర్ గౌడ్, జీవన్ రెడ్డి, డివిజన్ అధ్య క్షులు జీడి సంపత్ గౌడ్, పోతుల వినోద్ యాదవ్, ఉమేష్ సింగ్, వైనాల ప్రవీ ణ్, మాజీ కౌన్సిలర్ వెంకూ, నాయకులు పంజా శ్రీనివాస్ యాదవ్, కుట్టి శ్రీనివాస్ యాదవ్, పిట్టల నాగరాజు, ప్రభా వతి, అర్వరాజు, బాబు, సత్యనారాయణ, బ్రహ్మయ్య, సుమలత యాదవ్, పుష్పలత, కనకలక్ష్మి, ఫరీద్, ఫారుక్, గఫూర్, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో
# వికలాంగులకు నిత్యా వసర సరుకులు, పండ్లు పంపిణీ





**మల్కాజిగిరి,జూన్ 2, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్స వం సందర్భంగా భగవాన్ శ్రీ సత్య సాయి సేవా సమి తి ఆధ్వర్యంలో పలువు రు వికలాంగులకు నిత్యా వసర సరుకులు, పండ్లు పంపిణీ చేశారు. శ్రీ సత్య సాయి సేవా సమితి సభ్యులు ఏ.వి.స్వామి, ఏ.దుర్గ ప్రసాద్, ఏ.కనక దుర్గ ప్రసన్న తదితరులు ఆదివారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం ఎదుట వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎన్. వినయ్ శాంతా బాయి చేతుల మీదగా 20 మంది వికలాంగులకు నిత్యావస ర వస్తువులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ...భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సేవా మల్కాజిగిరి ఏ.వి స్వామి గత 25.సం" ల నుండి మా వికలాంగుల కోసం అనేక సేవా కార్య క్రమాలు చేస్తున్నారని తెలిపారు. నిత్యావసర వస్తువులతో పాటు ఆహారం, వస్త్ర దానం, పుస్తకాలు ఇలా ఏదో ఒక రూపంలో తమకు సహాయం చేస్తున్నారని చెప్పా రు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరా ట సమితి తరపున హృద య పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటం స్ఫూర్తిదాయకం

– కార్పొరేటర్ శ్రవణ్ కుమార్

**మల్కాజిగిరి, జూన్ 2, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధనకు తొలి, మలి దశలలో విద్యార్థు లు, యువకులు, సకల జనులు చేసిన పోరాటం, ప్రాణత్యాగం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ అన్నారు. ఆదివారం డివిజన్ పరిధి లోని వెస్ట్ శ్రీకృష్ణ నగర్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాలనీ వాసు లకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బాలలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతు లను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు రామకృ ష్ణ, శ్రీనివాస్, బాలకృష్ణ, రాజేశ్వరి,శరత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# ఎందరో పోరాట యోధుల ప్రాణ త్యాగానికి ప్రతిరూపమే తెలంగాణ

– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్ వెంకటేష్ మహారాజ్



**బషీరాబాద్ జూన్ 2 ప్రజాజ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్ వెంకటేష్ మహారాజ్, జాతీయ జెండా ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగధనులు పలంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ఇట్టి త్యాగానికి ఎందరో పోరాట యోధులు ప్రాణ త్యాగానికి ప్రతిరూపమే తెలంగాణ అని అన్నారు, సామాన్య ప్రజల పోరాటస్ఫూర్తితో చేసిన ప్రాణ త్యాగాలను గుర్తించి కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగిన లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియాగాంధీ దక్కిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దు, పవన్ ఠాకూర్, సాయిలు గౌడ్, నరేష్ చౌహాన్, కాలీద్, మస్తాన్ మునీర్, బసప్ప,తదితరులు పాల్గొన్నారు.

# పోయిన మొబైల్ ఫోన్ రికవరీ చేసి బాధితునికి అందజేత




**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 2 :** వికారాబాద్ జిల్లా చౌడాపురం మండల కేంద్ర పరిధిలోని విఠలపూర్ గ్రామానికి చెందిన నర్సింలు పోయిన మొబైల్ ఫోన్ రికవరీ చేసి బాధితులకు అప్పగించిన కుల్కచర్ల,చౌడాపూర్ ఉమ్మడి మండలాల ఎస్ఐ అన్వేష్ రెడ్డి.. ఈ మేరకు ఆదివారం ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... పోగొట్టుకున్న మొబైల్ బాధితుడు విఠలాపూర్ గ్రామా నివాసి పాల నర్సింలు బులోరో నడుపుతూ నిజామాబాద్ వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా మార్గ మధ్యంలో వస్తుండగా దారిలో తన వాహనం రోడ్డు పక్కల ఆపడం వలన తన మొబైల్ ఫోన్ ఎవరో దొంగిలించారనీ కుల్కచర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సెల్ ఫోన్ ఈఎంఈఐలను,సిఈఐఆర్ అప్లికేషన్ లో ఏంట్రీ చేసి ధర్యాప్తు చేయగా బాధితుడి మొబైల్ ఫోన్ పంజాబ్ లో ఉందాని ఎస్ఐ అన్వేష్ రెడ్డి గుర్తించి మొబైల్ లో వాడుతున్నటువంటి సిమ్ నెంబర్ కి కాల్ చేసి మాట్లాడి బాధితుడి మొబైల్ ఫోన్ పోస్ట్ ద్వారా విలువైన స్మార్ట్ పోన్ రికవరీ చేసి పొగొట్టుకున్న సెల్ ఫోన్ విలువ 60 వేల రూపాయలు విలువ చేసే సెల్ పోన్ బాధితునికి అందజేశారు.

# ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

తహసిల్దార్ ఆర్ మనోహర్ చక్రవర్తి



**జూన్ 2 (ప్రజా జ్యోతి )మోమిన్ పేట్** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సంబరంగా దశాబ్ది పండుగ తెలంగాణ ప్రజల ఆకాంక్షాలకు అనుగుణంగా రాష్ట్ర ఏర్పడి పదేళ్ల అవుతున్న నేపథ్యంలో మోమిన్ పేట్ లో దశాబ్దిస్ పండుగను సంబరంగా జరుపుకున్నారు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి అనంతరం తాసిల్దార్ కార్యాలయం ఆవరణ లో తహసిల్దార్ ఆర్ మనోహర్ చక్రవర్తి జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు అమరుల త్యాగ పలంతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించు కున్నామని తెలిపారు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ వసంత వెంకట్ జాతీయ జెండా ఆవిష్కరించారు ఆయా ప్రభుత్వ కార్యాలయావరణలో ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించారు.

# పెద్దేముల్ మండల కేంద్రంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**పెద్దేముల్ మండలం (ప్రజా జ్యోతి)జూన్ 02:**. పెద్దేముల్ మండల కేంద్రంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వికారాబాద్ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శోభారాణి. టి పి సి మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ ఎండి రియాజ్.మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ తో పాటు .కాంగ్రెస్ నాయకులు హాజరై ముందుగా తెలంగాణ తల్లీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం జెండాను ఆవిష్కరించి రాంష్ట గీతాన్ని ఆలపించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పన్నెండు వందల మంది అమరుల తల్లుల కడుపుకోత చూసి చలించిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేశారన్నారు. తెలంగాణ ప్రజలు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ ఎంపీటీసీ విద్య సాగర్ గ్రామ కమిటి అద్యక్షుడు. డివై. పెద్ద నర్సిములు.బీసీ సెల్ మండల కార్యదర్శి ఆనందం చారీ. యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోళ్ల గోపాల్ పడగల రాజు. షబ్బీర్. కోళ్ళ పింటప్ప నక్క రాజు. రాంరెడ్డి. రొంపల్లీ మలయ్య. పల్గునారు



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

– వివిధ కార్యాలయాల వద్ద జెండాను ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు





**తాండూర్ జూన్ 2 ప్రజా జ్యోతి:–** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని తాహసిల్దార్, ఎంపీడీవో, ఐసిడిఎస్, ఆర్ డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ శాఖ, విద్యా వనరుల శాఖ, కార్యాలయం తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్తు కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపిపి అనిత గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ దశబ్ది ఉత్సవాలను ఓ పండగల జరుపుకోవడం శుభ సూచకమన్నారు. అలాగే మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాలతో పాటు అంగన్వాడీ కేంద్రాల వద్ద జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఇది కార్యక్రమంలో ఎల్మకన్న సొసైటీ చైర్మన్ రవి గౌడ్, ఎంపిటిసి సుశీలమ్మ, రవి సిందే,కో ఆప్షన్ సభ్యుడు శంషో దీన్, నాయకులు వెంకటేష్, ఎంపీడీవో విశ్వప్రసాద్, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా బషీరాబాద్ మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**బషీరాబాద్ జూన్ 2 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాలలో మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది, ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కార్యాలయం నందు ఎస్సై రమేష్ కుమార్, తహసిల్దార్ కార్యాలయం నందు, జీవన్గి, దామర్ చేడ్, మైల్వార్, నవల్గా, మంతటి, రెడ్డి ఘనపూర్, ఇందర్ చేడ్, ఎక్మాయి, నీళ్లపల్లి, జలాల్పూర్, ఇస్మాయిల్ పూర్, క్యాద్గిర, మర్పల్లి, అల్లాపూర్, భోజనాయక్ తండ, వాల్యానాయక్ తండ,పలు తండాలలో, పాఠశాలలలో ప్రధానో ఉపాధ్యాయులు, స్పెషల్ ఆఫీసర్లు గ్రామపంచాయతీ సెక్రెటరీ, పలువురు రాజకీయ నాయకులు, పంచాయతీ కార్యాలయం నందు జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవులు, రమేష్, షేరా□న్,ఎంపీడీవో సిబ్బంది, ఆర్ఐ రాకేష్, వెంకటేష్,ఎమ్మార్వో సిబ్బంది, పోలీస్ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు,



# మద్యం మత్తులో కార్మికుడు ఆత్మహత్య



**తాండూర్ జూన్ 2 ప్రజా జ్యోతి :-** మద్యానికి బానిసైనా ఓ కార్మికుడు భార్యతో గొడవపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాలకు ప్రకారం తాండూరు మండల పరిధిలోని భాసవేశ్వరా నగర్ మారుతీ స్టోన్ పాలిషింగ్ యూనిట్ లో పని చేసే కార్మికుడు వడ్డే రాజు తండ్రి చంద్రప్ప వయస్సు :ట30ఊ కులం :బీసీ ఇతడికి మద్యం తాగే అలవాటు ఉండటంతో రోజు మద్యం తాగి భార్యతో గొడవ పడే వాడని వెల్లడించారు. రోజు మాదిరిగానే మద్యం మత్తులో గొడవపడిన మృతుడు వడ్డె రాజు తీవ్ర మనస్థాపంతో జీవితంపై విరక్తి చెంది తన రూంలో ఓ ఇనుప రాడ్ కు చీరతో ఉరి వేసుకొని ఆత్మకు పాల్పడినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# బీరప్ప స్వామి కృపతో సర్వం సుభిక్షం



**యాలాల్ జూన్ 2 ప్రజా జ్యోతి** బీరప్ప స్వామి కృప తాండూరు నియోజకవర్గం ప్రజలపై అనునిత్యం ఉండాలని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని జక్కేపల్లి గ్రామంలో జరిగిన బీరప్ప ఉత్సవాల్లో వారు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కోరికలు తీర్చే కొంగుబంగారంగా బీరప్ప స్వామి కృప అందరిపై ఉంటుందన్నారు . జక్కపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ బీరప్ప స్వామి మహా మహిమాన్విత స్వామిగా పేరు ప్రఖ్యాతులు పొందారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తాండూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందన్నారు. ముఖ్యమంత్రి తెలియవంటేకి సహకారంతో తాండూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుని ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జక్కపల్లి బిసిసిఎల్ అధ్యక్షుడు అమృతప్ప మైపాల్ మాజీ సర్పంచ్ యాదిరెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షుడు మొగులప్ప బి బ్లాక్ అధ్యక్షుడు అనిల్ గుప్తా పెద్దేమోల్ మండల్ దారాసింగ్ కో ఆప్షన్ సభ్యుడు అక్బర్ బాబా బాల్ రెడ్డి రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# నవాబుపేట్ మండల పరిధిలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**నవబుపేట్ జూన్ 2 (ప్రజా జ్యోతి)** నవాబుపేట్ మండల కేంద్రంలో మండల పరిధిలో ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయంలో అలాగే ఆయా గ్రామాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ యొక్క వేడుకలు ప్రశాంతంగా ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల పరిధిలోని పూలపల్లి గ్రామంలో ప్రత్యేక అధికారి ప్రసన్నలక్ష్మి ఏవో జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు మహేశ్వరి, అంగన్వాడి ఉపాధ్యాయురాలు అనంతమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైస్ ఎంపిపి జన్మదినోత్సవం సందర్భంగా అక్నాపూర్‌లో మండలస్థాయి క్రికెట్ వాలీబాల్ టోర్నమెంట్

**నవాబుపేట్ జూన్ 2 (ప్రజా జ్యోతి)** ఉరుకులు, పరుగుల ప్రస్తుత సమాజంలో క్రీడలతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని అక్నాపూర్ గ్రామ యువజన నాయకులు అన్నారు.జూన్ 6న నవాబ్ పేట్ వైస్ ఎంపిపి కౌకుంట్ల బందయ్య గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని అక్నాపూర్ గ్రామ యువజన సంఘాల ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్,వాలీబాల్ టోర్నమెంట్ ను నేటి నుండి నిర్వహించనున్నారు.సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఇటువంటి టోర్నమెంట్‌లు ఉపయోగపడతాయని అన్నారు.క్రీడాకారుల్లో ఉత్సాహంతో పాటు మానసికోల్లాసానికి సైతం వీటితో పెంపొందించవచ్చన్నారు. ఈ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 15వేలు, రెండవ స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 6 వేల నగదు.వాలీబాల్ మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 10వేలు, రెండవ స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 5వేల నగదు బహుమతితో పాటు ట్రోఫీ అందజేస్తామని వివరించారు.నవాబ్ పేట్ మండలంలోని అన్ని గ్రామాల క్రీడాకారులు పెద్ద ఎత్తున ఈ టోర్నమెంట్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# బాల్యవివాహాన్ని అడ్డుకున్న పోలీస్‌లు




**ధారూర్ జూన్ 02(ప్రజా జ్యోతి)** ఆదివారం నాడు మధ్యాహ్న సమయంలో మండల కేంద్రంలో చర్చి వద్ద బాల్యవివాహం చేస్తున్నారన్న సమాచారం అందడంతో పోలీస్‌లు చైల్డ్ లైన్ వారు సంయుక్తంగా కలిసి చర్చి సమీపంలో కర్ణాటక ప్రాంతానికి చెందిన వాసులు బీదర్ జిల్లాలోని కంతానా గ్రామానికి చెందిన సురేష్ మరియు దేవీ కూతురు అయినటువంటి మైనర్ బాలికకు వారి కుటుంబీకులైన అబ్బాయికి వివాహం చేయాలని చర్చి వద్ద ఏర్పాట్లు చేస్తుండగా అట్టి బాల్యవివాహాన్ని అడ్డుకోవడం జరిగిందని తదుపరి అట్టి మైనర్ బాలికను చైల్డ్ లైన్ వారికి అప్పగించినట్లు ఎస్ఐ పి.వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

## ఎందరో పోరాట యోధుల ప్రాణ త్యాగానికి ప్రతిరూపమే తెలంగాణా





**యలల్ జూన్ 2 ప్రజా జ్యోతి** యాలాల మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో ఎంఈఓ ఎంఆర్ఓ పోలీస్ స్టేషన్ డ్వాక్రా ఆరోగ్య కేంద్రం వివిధ కార్యాలయాల్లో వివిధ హాస్టల్లో ప్రభుత్వ పాఠశాలలు ఇతర కార్యాలయాలు ఆయా కార్యాలయాల అధికారులు జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ గీతాన్ని ఆలపించి తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. వందలాదిమంది ఆత్మ గౌరవ ప్రాణ త్యాగ పోరాట ఫలితమే నేటి తెలంగాణా అని తెలిపారు, నాటి నిజాం కు, రజాకార్లకు, దొరల గడీలకు వ్యతిరేకంగా మొదలైన ఆత్మ గౌరవ స్వాతంత్ర పోరాటం సాధించుకున్న తెలంగాణ అనంతరం ఉమ్మడి రాష్ట్ర పాలకుల స్వార్ధ పాలనలో తిరిగి మొదలైన తొలి, మలి దశ ఉద్యమాల లో అమరవీరుల రక్తం తో ఎరుపెక్కిన తెలంగాణా సమాజం చేసిన ఉద్యమ పోరాటాలు, ఉమ్మడి రాష్ట్రం లో పాలకుల అణచి వేతకు గురైనా విద్యార్థుల, ఉద్యోగుల, సామాన్య ప్రజల పోరాట స్ఫూర్తి తో చేసిన ప్రాణ త్యాగాల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. అటువంటి త్యాగధనుల పోరాటం తో, అమరుల త్యాగాలను గౌరవించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని నేడు జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలేశ్వర గుప్తా లిఎందరో పోరాట యోధుల ప్రాణ త్యాగానికి ప్రతిరూపమే తెలంగాణా! యాలాల మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో ఎంఈఓ ఎంఆర్ఓ పోలీస్ స్టేషన్ డ్వాక్రా ఆరోగ్య కేంద్రం వివిధ కార్యాలయాల్లో వివిధ హాస్టల్లో ప్రభుత్వ పాఠశాలలు ఇతర కార్యాలయాలు ఆయా కార్యాలయాల అధికారులు జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ గీతాన్ని ఆలపించి తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. వందలాదిమంది ఆత్మ గౌరవ ప్రాణ త్యాగ పోరాట ఫలితమే నేటి తెలంగాణా అని తెలిపారు, నాటి నిజాం కు, రజాకార్లకు, దొరల గడీలకు వ్యతిరేకంగా మొదలైన ఆత్మ గౌరవ స్వాతంత్ర పోరాటం సాధించుకున్న తెలంగాణ అనంతరం ఉమ్మడి రాష్ట్ర పాలకుల స్వార్ధ పాలనలో తిరిగి మొదలైన తొలి, మలి దశ ఉద్యమాల లో అమరవీరుల రక్తం తో ఎరుపెక్కిన తెలంగాణా సమాజం చేసిన ఉద్యమ పోరాటాలు, ఉమ్మడి రాష్ట్రం లో పాలకుల అణచి వేతకు గురైనా విద్యార్థుల, ఉద్యోగుల, సామాన్య ప్రజల పోరాట స్ఫూర్తి తో చేసిన ప్రాణ త్యాగాల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. అటువంటి త్యాగధనుల పోరాటం తో, అమరుల త్యాగాలను గౌరవించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని నేడు జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలేశ్వర గుప్తా ఎమ్మార్వో మునిరుద్దీన్ ఎంపీడీవో పుష్పలీల ఎంఈఓ సుధాకర్ రెడ్డి డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మణ్ నాయక్ ఎస్సై శంకర్ పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి వివిధ హాస్టల్లో నిర్వాహకులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారుఎంపీడీవో పుష్పలీల ఎంఈఓ సుధాకర్ రెడ్డి డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మణ్ నాయక్ ఎస్సై శంకర్ పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి మాజీ పి ఎస్ సి ఎస్ చైర్మన్ సిద్రాల శ్రీనివాస్ వివిధ హాస్టల్లో నిర్వాహకులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేనివి

– వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి,జూన్ 02(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని, స్వరాష్ట్ర పోరాటము లో అమరవీరుల త్యాగాల వల్ల ఏర్పడిన తెలంగాణా రాష్ట్రం ఉత్సవాలు ఘనంగా జరుపు కుంటున్నామని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారము రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ముందుగా పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర ఉన్న అమరవీరుల స్తుపానికి జిల్లా ఎస్పి కొట్టి రెడ్డి తో కలిసి పుల మాలలు సమర్పించి నివాళులు అర్పించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో జాతీయ పతాకావిష్కరణ గావించిన అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వరాష్ట్ర పోరాటం లో అమర వీరుల త్యాగాలు మరువలేవని, ఉద్యమం లో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలుపుతూ, ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 వసంతాలు పూర్తి చేసుకొని 11 వ వసంతంలోకి అడుగిడుతూ ఉత్సాహ పూరిత వాతావరణంలో వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారి ఆశయాలు, ఆకాంక్షల మేరకు రాష్ట్రాన్ని, జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుటలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన లోక సభ ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, సజావుగా నిర్వహించుటలో, అధిక సంఖ్యలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకొనుటలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు అన్ని స్థాయిల ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తాండూర్ బాలికల ఉన్నత పాటశాల, టి ఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ బాలికల పాటశాల మోమిన్ పెట్, సరస్వతి నిత్య కళాశాల వికారాబాద్, బాల కేంద్రము , విద్యార్థులు , తెలంగాణా సాంస్కృతికసారథి బృందం కళాకారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, చూపరులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎస్పీ కొట్టి రెడ్డి, అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, ట్రైని కలెక్టర్ ఉమా హారతి, పరిగి ఎమ్మెల్యే రామ్ మోహన్ రెడ్డి, జడ్ పి చైర్ పర్సన్ సునితా మహేందర్ రెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిదులు ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

### వట్పల్లి మండల కేంద్రంలో

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం





**వట్పల్లి,జూన్2(ప్రజాజ్యోతి)** వట్పల్లి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయం మరియు చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నిర్వహించడం జరిగింది. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి అమరవీరులను స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సురేష్ గౌడ్, బీజేవైఎం జిల్లా వైస్ ప్రెసిడెంట్ పట్లోళ్ల అరవింద, మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి బీరప్ప ,ఆందోల్ సోషల్ మీడియా కో కన్వీనర్ సంగమేశ్వర్,మండల సోషల్ మీడియా కన్వీనర్ కమ్మరి శశిధర్, మండల నాయకులు గోపాల్, కృష్ణ , లక్ష్మణ్ గౌడ్,రాజశేఖర్ రెడ్డి ,యాదగౌడ్, విజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

## సిరిపురం యాదయ్య ఆశయాల కోసం కృషి

– సిరిపురం యాదయ్య విగ్రహానికి నివాళులర్పించిన మహేశ్వరం సీనియర్ జర్నలిస్టు తడక నర్సింహా మహేశ్వరం జర్నలిస్టులు





**మహేశ్వరం, జూన్ 02, (ప్రజా జ్యోతి )** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు సిరిపురం యాదయ్య విగ్రహానికి నివాళులర్పించిన మహేశ్వరం సీనియర్ జర్నలిస్టులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం గేటు వద్ద నాగారం గ్రామానికి చెందిన సిరిపురం యాదయ్య తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రావాలని తన ప్రాణ త్యాగం చేశారు. తెలంగాణ ఆవిర్భావం సందర్భంగా ఆదివారం నాడు మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ జర్నలిస్టులు అందరూ కలిసి సిరిపురం యాదయ్య విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో జర్నలిస్టు కీలకపాత్ర పోషించారని ఎంతో మంది జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అయినా ఎవరు భయపడకుండా జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని వారి వంతు పాత్ర పోషించి అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. సిరిపురం యాదయ్య ఆశల కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు తడక నర్సింహా, బంటు వెంకటేష్, భీమ్లా నాయక్, నాగేష్, చంద్రశేఖర్, రాజేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ మునిసిపల్‌లో

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవిర్భవ దినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్ జూన్ 2(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవం సందర్భంగా దుండిగల్ మునిసిపల్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన దుండిగల్ పురపాలక చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ . అనంతరం అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు, కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, యంఆర్వో సయీద్ అబ్దుల్ మతిన్, కౌన్సిలర్ భారత్ కుమార్, సీనియర్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బాల క్రిష్ణ, నాయకులు, మేనేజర్ నరసింహా, మునిసిపల్ మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### దక్షిణాదిలో 'ఎక్స్‌పర్ట్ ప్రెగ్నెన్సీ కేర్ సొల్యూషన్ పార్ట్‌నర్'ని ప్రారంభించిన

# ప్రెగా న్యూస్ బ్రాండ్ అంబాసిడర్ కాజల్ అగర్వాల్




**శేరిలింగంపల్లి, జూన్ 02 (ప్రజాజ్యోతి):** భారతదేశంలో 85 శాతం మార్కెట్ వాటా కల్గి ఉన్న మ్యాన్‌కైండ్ ఫార్మా హౌస్ కు చెందిన అగ్రగామి ప్రెగ్నెన్సీ డిటెక్షన్ కార్డ్ (గర్భధారణ పరీక్ష కార్డ్) ప్రెగా న్యూస్, దక్షిణాది మార్కెట్ కోసం ప్రముఖ నటి కాజల్ అగర్వాల్‌తో తన నిపుణులైన గర్భధారణ సంరక్షణ పరిష్కార భాగస్వామిని ప్రారంభించినట్లు సంస్థ ప్రకటించింది. ఈ సందర్భంగా కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ,తల్లి,బిడ్డ ఇద్దరి ఆరోగ్యం మరియు శ్రేయస్సును కాపాడటంలో ముందస్తు గర్భధారణ గుర్తింపు యొక్క కీలక పాత్రను పోషిస్తుంది అని తెలిపింది. మాన్‌కైండ్ ఫార్మా సేల్స్, మార్కెటింగ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ జాయ్ ఛటర్జీ మాట్లాడుతూ, "గర్భం యొక్క వివిధ దశలకు అవసరమైన ఉత్పత్తులను అందించడం ద్వారా ఈ విభాగంలో సముచిత స్థానాన్ని ఏర్పరచుకున్నందుకు మేము గర్విస్తున్నాము. గర్భాధారణపై సరి అయిన అవగాహన పెంచడానికి, మేము మా బ్రాండ్ అంబాసిడర్ కాజల్ అగర్వాల్‌తో భాగస్వామ్యం చేసాము. ఆమె ప్రభావం ద్వారా, మేము ఈ ప్రాంతంలోని కాబోయే మాతృమూర్తులను చేరుకోవడం మరియు వారికి మెరుగైన సేవలందించడం లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ సందర్భంగా దక్షిన ప్రాంతీయ బ్రాండ్ అంబాసిడర్ కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ, "మాతృత్వం అనేది మీరు గర్భవతి అని తెలుసుకున్న ఆనందంతో ప్రారంభమయ్యే అందమైన ప్రయాణం. ఈ దశలో, ఒక వ్యక్తి ఖచ్చితమైన గర్భధారణ గుర్తింపు సాధనంపై ఆధారపడటం చాలా ముఖ్యం. ప్రెగా న్యూస్ దశాబ్దాలుగా భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన ప్రెగ్నెన్సీ డిటెక్షన్ కిట్‌లలో ఒకటిగా ఉంది, బ్రాండ్‌కు ప్రాతినిధ్యం వహించడం నాకు గర్వకారణం" అని అన్నారు.

## తెలంగాణ ప్రజల చిరకాల కోరిక స్వరాష్ట్ర కళను నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం

– ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి జగదీశ్వర్ గౌడ్




**కూకట్‌పల్లి, జూన్ 02 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కోరిక స్వరాష్టకలను నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు, కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ లో నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు తో కలిసి డివిజన్ అధ్యక్షులు, నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని త్రివర్ణాన్ని పతకాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ ఎగురవేసిన తెలంగాణ అమరవీరులకు, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఎం .ఏ.రేవంత్ రెడ్డి సారధ్యంలోని రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా ముఖ్యమంత్రి తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ప్రజల అవసరాలు ఆకాంక్షలకు అనుగుణంగా ఆయన పాలన సాగుతున్నదని సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని,రాష్ట్రంలో ప్రజాపాలన దిశగా ముఖ్యమంత్రి, మంత్రులు, నాయకులు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పెద్దలు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్చార్జులు, మైనారిటీ సోదరులు, మహిళా సోదరీమణులు, యువ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవాదళ్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మొయినాబాద్ మెథడిస్ట్ చర్చ్ ఉచిత వైద్య శిబిరం

– డాక్టర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో

**మొయినాబాద్ జూన్ 2 ( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మెథడిస్ట్ చర్చిలో మొయినాబాద్ మేద హాస్పిటల్ డాక్టర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం. ఆదివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకి మెథడిస్ట్ చర్చి వాళ్ళకి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు .షుగర్ టెస్ట్. కొలెస్ట్రా టెస్ట్. దాదాపు 100 మంది వారికి టెస్టులు నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు డాక్టర్ పవన్ కుమార్ కి మెథడిస్ట్ చర్చ్ పాస్టర్ మరియు చర్చ్ వాళ్లంతా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పూసల పరమేష్. షాబాద్ ప్రవీణ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ దే

– పాపిరెడ్డి నగర్‌లో ఘనంగా తెలంగాణ దశాబ్ది వేడుకలు



**కూకట్ పల్లి, జూన్ 02 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రాన్ని తన ఆమరణ నిరాహార దీక్షతో సాధించి పదేండ్ల కాలంలో తీర్చిదిద్దున ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని పాపి రెడ్డి నగర్ కాంటేస్టడ్ అధ్యక్షులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటితో పదేళ్లు పూ-ర్తయిన నేపథ్యంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పాపిరెడ్డి నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ ఆలయం రోడ్డు నెంబర్ 9 సెంటర్ వద్ద పాపిరెడ్డి నగర్ కాంటేస్టడ్ అధ్యక్షులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి, పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కొట్లాడి సాధించిన రాష్ట్రాన్ని దశాబ్ద కాలం పాటు కేసిఆర్ సారథ్యంలో ఊహించని రీతిలో అభివృద్ధి చెందిందని, సాగునీటి, వ్యవసాయ, విద్యుత్, పారిశ్రామిక రంగాల్లో అద్భుత ప్రగతి సాధించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు మాయ రాజయ్య, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దాకురి రాజేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మాయ బాల నరసయ్య, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, మల్లా రెడ్డి, ప్రభాకర్ పద్మశాలి, కార్ల తిరుపతి రెడ్డి, టీవీ పద్మ, యాదవ్, పద్మ, కరుణ శ్రీ రెడ్డి, భూలక్ష్మి, శరత్ రెడ్డి, వడ్డెర యాదగిరి, రవీందర్ రెడ్డి, సాయిబాబా, వేంకటేశ్వర రెడ్డి, నాగరాజు, కృష్ణ రెడ్డి, స్వామి, నర్సింహ రెడ్డి, రాములు, ఇంద్ర సేనా రెడ్డి, రాజి రెడ్డి, నర్సింహులు, కొండూరి యాదగిరి, లక్ష్మణ్ మేస్త్రి, బాలశౌరి, క్రిష్టా రెడ్డి,మనోజ్, స్కైలాబ్, భాస్కర్, రంగ రెడ్డి, కర్క నారాయణ్ రెడ్డి, సోమ నరసయ్య, మల్లికార్జున్, రవి ఇతర నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే

– తెలంగాణ ప్రజల చిరకాల హాలో నెరవేరిందంటే అమరవీరుల త్యాగఫలమే

– శేరీ సతీష్ రెడ్డి, గాలి బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**కూకట్ పల్లి, జూన్ 02 (ప్రజా జ్యోతి) :** ఏఐసిసి జాతీయ నాయకురాలు సోనియా గాంధీ చొరవతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం గా ఆవిర్భవించిందని, ఆమె రుణం తీర్చుకోలేనిదని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, గాలి బాలాజీ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి రాజీవ్ గాంధీ సర్కిల్ , రమ్య గ్రౌండ్ , టెంపుల్ బస్ స్టాప్, బాలాజీ నగర్ గాంధీ విగ్రహం , బాలాజీ నగర్ విజయదుర్గ హెూటల్ దగ్గర సతీష్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి, గాలి బాలాజీ మాట్లాడుతూ.. అమరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని సతీష్ రెడ్డి అన్నారు. సోనియా సోనియా గాంధీతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే కాంగ్రెస్ పార్టీ నష్టపోతుందని తెలిసి, యువకుల బలిదానాలను ఆపడానికి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ యావత్ ఆమెకు రుణపడి ఉండాలన్నారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని ఎల్లవేళలా గుర్తించుకుంటారని అన్నారు. అమరుల ఆశయ సాధన లక్ష్యంగా ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఆల్విన్ కాలనీ డివిజన్ లో ఘనంగా తెలంగాణ దశాబ్ది వేడుకలు

**కూకట్ పల్లి, జూన్ 02 (ప్రజా జ్యోతి) :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటితో పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలమేరకు 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ కార్యాలయం వద్ద డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఆల్విన్ కాలనీ డివిజన్ కు చెందిన పలువురు ఉద్యమకారులను కార్పొరేటర్ సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఆల్విన్ కాలనీ డివిజన్ కు చెందిన పలువురు ఉద్యమకారులను కార్పొరేటర్ సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణ

# త్యాగాలు చేసిన అమరులందరికి ఘన నివాళులు

– నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్."

– కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది.. తెలంగాణ ఉద్యమ నినాదానికి సార్ధకత తెచ్చింది

– టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం."



**కూకట్ పల్లి, జూన్ 02 (ప్రజా జ్యోతి) :**తెలంగాణ రాష్ట్ర 10వ ఆవిర్భావ వేడుకల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని మూసాపేట డివిజన్ లో తూము సంతోష్ పటేల్ ఆధ్వర్యంలో, ఫతేనగర్ డివిజన్ లో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో, బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడా లో కాంగ్రెస్ పార్టీ నాయకులు హేమంత్, శేఖర్ గజానంద్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలలో పాల్గొని జాతీయ జెండాలని ఆవిష్కరించి, కేక్ కట్ చేసి, సోనియా గాంధీ చిత్ర పటానికి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు త్యాగాలతో తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగాలు చేసిన వారికి నివాళులు అర్పించాలన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల బలిదానాలను అరికట్టేందుకు తెలంగాణ బిడ్డలను రక్షించేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలను పక్కన పెట్టి పార్లమెంట్ లో ప్రత్యేక బిల్లు పెట్టి పాస్ చేసిందని, అయితే రాష్ట్రంలో పదేండ్ల తర్వాత కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నినాదానికి సార్థకత ఉంటుందని తెలంగాణ ప్రజలందరూ సంబర పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్ప రెడ్డి, ఓబీసీ చైర్మన్ తూము వినయ్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు మరియు డివిజన్ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ మైనార్టి విభాగం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఎజాజ్ భాయ్

– నియామక పత్రం అందజేసిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ జాదవ్




**హైదరాబాద్, జూన్ 02 (ప్రజా జ్యోతి) :** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ మైనార్టి విభాగం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఎజాజ్ భాయ్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా అంజుమ్ బేగంలకు నియామక పత్రం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ జాదవ్ అందజేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో పార్టీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటిలను అమలు చేయాలని సునీల్ జాదవ్ డిమాండ్ చేశారు. అమరుల కుటుంబాలకు న్యాయం చేయాలని, కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. అమరుల కుటుంబాలకు న్యాయం చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తే సహించేది లేదన్నారు. పెద్ద ఎత్తున ఉద్యమం చేవడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో తమ పార్టీని మరింతగా బలోపేతం చేసి వచ్చే అన్ని ఎన్నికలు జిహెచ్ఎంసి, స్థానిక సంస్థలు, జెడ్పిటిసిలలో పోటి చేస్తామని చెప్పారు. ఏజాజ్ భాయ్ మాట్లాడుతూ జంట నగరాల్లో పార్టీ పటిష్టత కోసం కృషి చేసి జిహెచ్ఎంసిపై జెండాను ఎగరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మైనార్టి విభాగం అధ్యక్షుడు మహ్మద్ పాషా, నాయకులు షేక్ అబ్దుల్, మహ్మద్ భాషాదాతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం



**కేశంపేట జూన్ 2 ప్రజా జ్యోతి** కేశంపేట మండల పరిధిలోని వేములవా గ్రామంలో ఆదివారం వార్షికోత్సవాలు గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు బొడ్రాయి పునప్రతిష్ట చేసి సంవత్సరం కావస్తుండడంతో గ్రామస్తులు శివసత్తుల పూనకాలతో బోనాల అలంకరణతో ఊరేగింపుగా వెళ్లి నాభిసల బడ్రాయికి బోనాలు సమర్పించి మహిళలు భక్తిశ్రద్ధలతో తమ మొక్కులు తీచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**కేశంపేట జూన్ 2 ప్రజా జ్యోతి** కేశంపేట మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయం ముందు త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు తెలంగాణ ఆవిర్భవించి పది సంవత్సరాలు పూర్తి కావడంతో మండల్ కార్యాలయ ఆవరణంలో ఎంపీపీ రవీందర్ యాదవ్ త్రివర్ణ పథకాన్ని ఎగరవేశారు తాసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్వో అజామలీ పోలీస్ స్టేషన్ ఎదుట



ఎస్సై లింగం జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి నాయకులు శ్రీధర్ రెడ్డి జగదీశ్వర్ గౌడ్ రాముల నాయక్ జమాల్ ఖాన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు

# అమరవీరుల త్యాగ ఫలితమే నేటి తెలంగాణ

– చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామేన భీమ్ భరత్

– చేవెళ్లలో ఘనంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




**చేవెళ్ల జూన్ 02(ప్రజా జ్యోతి):** వేల మంది అమరవీరుల త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రమని చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ బీమ్ భారత్ తెలిపారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు అవతరణ దినోత్సవ వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ భీమ్ భరత్ పాల్గొని స్థానిక నాయకులు తో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. కాంగ్రెస్ నాయకులు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో 1200 మంది విద్యార్థుల బలిదానాలను చూసి తట్టుకోలేక రాష్ట్రంలో పార్టీకి నష్టం వచ్చిన తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చుకుందని గుర్తు చేశారు. అమరుల త్యాగాలను గౌరవించి ఇచ్చిన తెలంగాణను గత పదేళ్లుగా కెసిఆర్ కుటుంబం దోచుకొని రాష్ట్రాన్ని అప్పుల మయంగా చేశారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో బిజెపి పార్టీ మత రాజకీయాలు చేస్తూ తెలంగాణ మతసామరస్య సంస్కృతిని కలుషితం చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి కాంగ్రెస్ పార్టీని గెలిపించి ప్రజలంతా కానుకగా ఇచ్చారన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన కొనసాగుతుందని పార్టీ కార్యకర్తలు ప్రజలు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అవినీతి రహిత ప్రజాహిత తెలంగాణను పునర్ నిర్మించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుండాల రాములు, పిసిసి సమితి కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, ఓబీసీ మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, పాటి దామోదర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మల్లేష్, సాయి రెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జ్ బురాన్ సురేష్, మాణిక్యం, అశోక్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముడిమ్యాలలో వైభవంగా మల్లన్న బోనాలు





**చేవెళ్ల జూన్ 02 (ప్రజా జ్యోతి):** ముడిమ్యాల గ్రామంలో మల్లన్న బోనాలు కురుమ సంఘం నాయకులు గ్రామ ప్రజలతో కలిసి ఘనంగా నిర్వహించారు. పోతురాజుల నృత్యాలు శివసత్తుల పునకాలు ఆకట్టుకున్నాయి. ఈరగోళల విన్యాసాలు డిల్లెం పల్లెం దరువు తాళం సప్పుల్లతో గ్రామస్తులు ఆనందంగా ఉత్సవం నిర్వహించారు. సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ.. మల్లన్న స్వామి ఆశీస్సులు గ్రామస్తులపై ఉండాలని గ్రామాన్ని చల్లగా చూడాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి, పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, ఓబీసీ మండల అధ్యక్షులు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ పడాల రాములు, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, శ్రీశైలం, గౌడి చెర్ల రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సేవా పథకం' అందుకున్న కె జంగయ్య

– అభినందించిన కలెక్టర్, జిల్లా ఎస్పీ చందన దీప్తి



**హైదరాబాద్, జూన్ 02 (ప్రజా జ్యోతి) :** పోలీస్ డిపార్ట్మెంట్ తాను అందించిన సేవలకు గాను తెలంగాణ స్టేట్ పోలీస్ అసోసియేషన్ కో-ఆప్షన్ మెంబర్, ఏఆర్ ఎస్ఐ కె.జంగయ్య ప్రతిష్టాత్మక 'పోలీస్ సేవా పథకం' తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం నల్గొండ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి ఐఏఎస్, జిల్లా ఎస్పీ చందన దీప్తి ఐపీఎస్ ఇరువురి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా జంగయ్యను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చందన దీప్తి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసి భవిష్యత్తులో మరిన్ని మెడల్స్ సాధించాలని ఆకాంక్షించారు.

# గ్యాంబ్లింగ్‌లా ఎగ్జిట్ పోల్స్

మొదటిపేజీ తరువాయి..

వస్తాయని ఒకరు.. ఒక సీటు వస్తుందని మరొకరు చెప్పారు. 11 సీట్లు వచ్చినంత మాత్రాన పొంగిపోయేది లేదు.. 3 వచ్చినా కుంగిపోయేది లేదు. రాజకీయ జయాపజయాలు మనకి లెక్కకాదు అని అన్నారు. భారాస మహావృక్షం.. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాక కొంత నైరాశ్యంలో ఉన్నాం. కానీ ఆ తర్వాత బస్సు యాత్ర మొదలుపెట్టగానే మళ్లీ అదే గర్జన కనిపించింది. వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిచేది భారాసనే. చేప పిల్లలు, గొర్రె పిల్లలను పంపిణీ చేస్తే అపహాస్యం చేశారు. భారాస హయాంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేశాం. కేవలం 1.08 శాతం ఓట్ల తేడాతో ఓడిపోయాం. గులాబీ జెండా పుట్టిందే తెలంగాణ రక్షణ కోసం. రాజకీయం నిరంతర ప్రవాహం.. అధికారంలో ఉంటేనే రాజకీయం కాదు. ప్రజల కోసం పనిచేయడమే మన కర్తవ్యం. సీఎం సొంత జిల్లా మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించాం అని కేసీఆర్ అన్నారు. ఉద్యమ నేపథ్యాన్ని వివరిస్తూ.. ప్రొఫెసర్ జయశంకర్ ఆజన్మ తెలంగాణ వాది అని.. ఈ సమయంలో ఆయన్ను స్మరించుకోకుండా ఉండలేమని కేసీఆర్ అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో ఆయన మాట్లాడారు. అప్పట్లో చాలా మంది ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ప్రారంభించారన్నారు. గతంలో తెలంగాణ అనే పదాన్నే పలకవద్దని అప్పటి స్పీకర్ అసెంబ్లీలో అన్నారని చెప్పారు. ఇక్కడి భాష స్వచ్ఛమైన తెలుగు కాదని కొందరు హేళన చేశారన్నారు. ముల్కీ నిబంధనల అంశం చాలా ఏళ్లు న్యాయపోరాటంగా మారింది. ఆ నిబంధనలు సమంజసమే అని సుప్రీంకోర్టు చెప్పింది. ఆ తీర్పుతో ఆంధ్రాలో జై ఆంధ్రా ఉద్యమం వచ్చింది. ఆ ఉద్యమంలో 70 మందికిపైగా కాల్పుల్లో చనిపోయారు. సుప్రీం తీర్పును కాలరాస్తూ కేంద్రం రాజ్యాంగ సవరణ చేసింది. ఎప్పటికైనా ఓ నాయకుడు రాకపోతాడా అని జయశంకర్ భావించారు. ఉమ్మడి ఏపీలో ముగ్గురు తెలంగాణ వాళ్లే సీఎంలు అయ్యారు. తెలంగాణ వ్యక్తి సీఎం కాగానే ఏదో ఒక గొడవ పెట్టి దించేసేవారు. వ్యూహం లేకపోవడం వల్లే 1969 ఉద్యమం విఫలమైంది. 2001లో కాదు.. 1999లోనే ఉద్యమం ప్రారంభమైంది. ఉద్యమ రూపాలు గుర్తు చేసుకుంటే ఒళ్లు పులకరిస్తుంది. ఉద్యమం ప్రారంభించగానే పదవులు, డబ్బు కోసం మొదలుపెట్టారనే ప్రచారం చేసేవారు. ఆ సమయంలో ఎవరైనా డబ్బు అడిగితే నాకు ఫోన్ చేయాలని చెప్పా. ఉద్యమ కార్యాచరణ కోసం ఆఫీసుకు స్థలం ఇచ్చారని కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసం కూలగొట్టారు. కార్యాలయం కోసం తెలంగాణలోనే తెలంగాణ వ్యక్తికి స్థలం దొరకని పరిస్థితి కల్పించారు.

## గాలి దుమారం బీభత్సం



మొదటిపేజీ తరువాయి..

ప్రవేశించాయి. రానున్న మూడు రోజుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో రుతుపవనాలు విస్తరించను న్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అనుకున్న సమయం కన్నా మూడు రోజులు ముందే రుతుపవనాలు ఏపీలోకి ప్రవేశించాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అక్కడక్కడ చెదురు ముదురుగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. పొడి వాతావరణం ఉన్నచోట మాత్రం కొంత ఉక్కపోత ఉండే అవకాశం ఉందన్నారు. ఈ ఏడాది మొదటి మంచి వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారిని సునంద పేర్కొన్నారు. ఈసారి సకాలంలో దేశమంతా రుతు పవనాలు విస్తరించి భారీ వర్షాలు నమోదు కానున్నాయి. రెమాల్ తుపాను కూడా బంగ్లాదేశ్ వైపు మరలిపోవడంతో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదలడానికి అనువైన వాతావరణం ఏర్పడింది. నైరుతి రుతు పవనాలు త్వరగా రాష్ట్రంలోకి ప్రవేశించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి త్వరగా తెలుగు రాష్ట్రాల్లో రుతు పవనాలు కదులుతుండటంతో రైతులు విత్తనాలు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గత ఏడాది సరైన వర్షాలు లేక అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కానీ ఈసారి పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈసారి జూన్ నెల సాధారణ వర్షపాతాన్ని మించి వర్షాలు నమోదవుతాయని ఐఎండీ తెలిపింది. కేవలం జూన్ నెల ఒక్కటే కాకుండా సెప్టెంబర్ వరకూ సాధారణం కంటే అధిక వం- ర్షపాతం నమోదవుతుందని అంచనా వేశారు. ఈశాన్య భారతదేశంలో మాత్రం సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. దక్షిణాదిన సాధారణం కంటే అధిక వర్షపాతం ఉంటుంది. జూన్–సెప్టెంబర్ అధిక వర్షపాతం నమోదు కావచ్చని తెలుస్తోంది. మరోవైపు రాష్ట్రంలో గత మూడు రోజులుగా తీవ్రమైన ఎండ, వేడి గాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో 50 డిగ్రీలు దాటి అధిక ఉష్ణోగ్రత నమోదవుతుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. నైరుతి రుతు పవనాలు త్వరగా తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశిస్తుండటంతో ఎండ, వేడిగాలుల నుంచి ఉపశమనం లభించినట్లు అవుతుందని ప్రజలు భావిస్తున్నారు.

# కన్యాకుమారిలో ఆధ్యాత్మిక సాధన ద్వారా కొత్త తీర్మానాలు ఆవిర్భవించాయి: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

**న్యూఢిల్లీ,జూన2:**

ప్రియమైన నా దేశప్రజలారా, అతిపెద్ద ప్రజాస్వామ్య పండుగలో ఒక మైలురాయి ఈరోజు జూన్ 1వ తేదీన పూర్తవుతోంది. కన్యాకుమారిలో మూడు రోజుల ఆధ్యాత్మిక యాత్ర ముగించుకుని ఇప్పుడే ఢిల్లీ వెళ్లే విమానం ఎక్కాను... కాశీతో పాటు పలు స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. ఎన్నో అనుభవాలు, ఎన్నో అనుభూతులు... నాలో అపరిమితమైన శక్తి ప్రవాహాన్ని అనుభవిస్తున్నాను. నిజానికి 2024, ఈ ఎన్నికల్లో ఎన్నో సంతోషకరమైన సంఘటనలు చోటుచేసుకున్నాయి. అమృత్ కాల్ తొలి లోక్ సభ ఎన్నికల్లో 1857 తొలి స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన మీరట్ నుంచి నా ప్రచారాన్ని ప్రారంభించాను. దేశం మొత్తం పర్యటించిన నాకు ఈ ఎన్నికలలో చివరి సమావేశం పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌లో జరిగింది. మన గురువుల భూమి అయిన సంత్ రవిదాస్ గారి తపోభూమి అయిన పంజాబ్ లో చివరి సమావేశం జరగడం కూడా చాలా ప్రత్యేకం. ఆ తర్వాత కన్యాకుమారిలో భరతమాత పాదాల చెంత కూర్చునే అవకాశం వచ్చింది. ఆ తొలి క్షణాల్లో ఎన్నికల హడావుడి నా మదిలో ప్రతిధ్వనించింది. ర్యాలీలు, రోడ్ షోలలో నేను చూసిన లెక్కలేనన్ని ముఖాలు నా కళ్ల ముందుకొచ్చాయి. తల్లులు, సోదరీమణులు మరియు కుమార్తెల అపరిమితమైన ప్రేమ, వారి ఆశీస్సులు... ... నా పట్ల వారి కళ్లలో ఉన్న నమ్మకం, ఆ ఆప్యాయత ... నేను ప్రతిదీ గ్రహించాను. నా కళ్ళు తడిగా మారాయి...నేను శూన్యంలోకి వెళుతున్నాను, ధ్యానంలోకి ప్రవేశిస్తున్నాను. కొద్ది క్షణాల్లోనే రాజకీయ వాదోపవాదాలు, దాడులు, ఎదురుదాడులు... ఆరోపణల స్వరాలు, మాటలు అన్నీ వాటంతట అవే శూన్యంలోకి వెళ్లిపోయాయి. నా మనసులో నిర్లిప్తత భావన మరింత తీవ్రమైంది... నా మనసు బాహ్య ప్రపంచం నుంచి పూర్తిగా దూరమైంది. ఇంతటి బృహత్తర బాధ్యతల నడుమ ఇలాంటి సాధన కష్టమే అయినా కన్యాకుమారి భూమి, స్వామి వివేకానంద స్ఫూర్తితో అది సులువైంది. నేను కూడా ఎంపీగా ఎన్నికను నా కాశీ ఓటర్ల కాళ్ల వద్ద వదిలేసి ఇక్కడికి వచ్చాను. ఈ విలువలను నాకు పుట్టుకతోనే ప్రసాదించిన దేవుడికి రుణపడి ఉంటాను. స్వామి వివేకానంద గారు ఆ ప్రదేశంలో ధ్యానం చేస్తున్నప్పుడు ఏమి అనుభవించి ఉంటారని నేను కూడా ఆలోచిస్తున్నాను! నా ఆధ్యాత్మిక సాధనలో కొంత భాగం ఈ రకమైన ఆలోచనా ప్రవాహంలో ప్రవహించింది. ఈ నిర్లిప్తత మధ్య, శాంతి మరియు ప్రశాంతత మధ్య, భారతదేశానికి ఉజ్వల భవిష్యత్తు కోసం భారతదేశ లక్ష్యాల కోసం నా మనస్సులో నిరంతరం ఆలోచనలు ఉప్పొంగుతున్నాయి. కన్యాకుమారి ఉదయించే సూర్యుడు నా ఆలోచనలకు కొత్త ఉత్తేజాన్ని ఇచ్చాడు, సముద్రం యొక్క విశాలత నా ఆలోచనలను విస్తరించింది మరియు క్షితిజ విస్తరణ విశ్వం లోతుల్లో పొందుపరిచిన ఏకత్వం యొక్క స్థిరమైన అనుభూతిని ఇచ్చింది హిమాలయాల ఒడిలో దశాబ్దాల క్రితం చేసిన ఆలోచనలు, అనుభవాలు పునరుజ్జీవం పొందుతున్నట్లు అనిపించింది. మిత్రులారా, కన్యాకుమారిలోని ఈ ప్రదేశం ఎప్పుడూ నా మనసుకు చాలా దగ్గరగా ఉంటుంది. కన్యాకుమారిలో వివేకానంద రాక్ మెమోరియల్ ను శ్రీ ఏక్ నాథ్ రనడే గారు నిర్మించారు. ఏక్ నాథ్ గారితో చాలా ప్రయాణం చేసే అవకాశం వచ్చింది. ఈ స్మారక చిహ్నం నిర్మాణ సమయంలో కన్యాకుమారిలో కొంతకాలం ఉండి సందర్శించడం సహజంగానే జరుగుతూ ఉండేది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు... ఇవి ప్రతి దేశస్థుడి హృదయంలో నిక్షిప్తమై ఉన్న మన ఉమ్మడి అస్తిత్వాలు. శక్తి మాత కన్యాకుమారిగా అవతరించిన శక్తిపీఠం ఇది. ఈ దక్షిణ చివరలో, శక్తి మాత తపస్సు చేసి, భారతదేశం యొక్క ఉత్తర చివరలో హిమాలయాలలో కూర్చున్న శివుని కోసం వేచి ఉంది. కన్యాకుమారి సంగమ క్షేత్రాల సంగమ ప్రదేశం. మన దేశంలోని పవిత్ర నదులు వివిధ సముద్రాలలో కలుస్తాయి,ఆ సముద్రాలు ఇక్కడ కలుస్తాయి. ఇక్కడ మరొక గొప్ప సంగమం కనిపిస్తుంది – భారతదేశం సైద్ధాంతిక సంగమం! వివేకానంద రాక్ మెమోరియల్ తో పాటు తిరువళ్లువర్ భారీ విగ్రహం, గాంధీ మండపం, కామరాజర్ మణి మండపం ఉన్నాయి. మహానుభావుల ఈ ఆలోచనల ప్రవాహాలు ఇక్కడ జాతీయ ఆలోచనల సంగమాన్ని ఏర్పరుస్తాయి. ఇది జాతి నిర్మాణానికి గొప్ప ప్రేరణల ఆవిర్భావానికి దారితీస్తుంది. భారతదేశం, దేశ ఐక్యతను శంకించే వారికి కన్యాకుమారి గడ్డ చెరగని ఐక్యత సందేశాన్ని ఇస్తుంది. కన్యాకుమారిలోని సంత్ తిరువళ్లువర్ భారీ విగ్రహం సముద్రం నుండి భారత మాత యొక్క విస్తీర్ణాన్ని తలపిస్తుంది. ఆయన రచించిన 'తిరుక్కురల్' తమిళ సాహిత్య రత్నాలతో నిండిన కిరీటం లాంటిది. ఇది జీవితంలోని ప్రతి అంశాన్ని వివరిస్తుంది, ఇది మన కోసం మరియు దేశం కోసం మన ఉత్తమమైనదాన్ని ఇవ్వడానికి మనలను ప్రేరేపిస్తుంది. అలాంటి గొప్ప వ్యక్తికి నివాళులు అర్పించడం కూడా నా గొప్ప అదృష్టం. మిత్రులారా, స్వామి వివేకానంద జీ ఈ విధంగా చెప్పారు– ప్రతి దేశానికి అందించడానికి ఒక సందేశం ఉంటుంది, నెరవేర్చడానికి ఒక లక్ష్యం ఉంటుంది, చేరుకోవాల్సిన గమ్యం ఉంటుంది. వేలాది సంవత్సరాలుగా భారతదేశం ఈ అర్థవంతమైన లక్ష్యంతో ముందుకు సాగుతోంది. భారతదేశం వేలాది సంవత్సరాలుగా ఆలోచనల పరిశోధనా కేంద్రంగా ఉంది. ఆర్థిక, భౌతిక ప్రాతిపదికన సంపాదించిన దాన్ని మన వ్యక్తిగత పెట్టుబడిగా ఎన్నడూ తూకం వేయబడలేదు. అందువలన ,'ఇదం న మమ' భారతదేశ స్వభావంలో సహజమైన స్వభావంగా మారింది. భారతదేశ సంక్షేమం ద్వారా ప్రపంచ శ్రేయస్సుకు, భారతదేశ పురోగతి ద్వారా ప్రపంచ పురోగతికి స్వాతంత్ర్యోద్యమం ఒక గొప్ప ఉదాహరణ. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది. ఆ సమయంలో ప్రపంచంలోని అనేక దేశాలు బానిసత్వంలో ఉండేవి. భారత స్వాతంత్ర్యం కూడా ఆ దేశాలకు స్ఫూర్తినిచ్చి, బలపరిచి, వాటికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టింది. ప్రస్తుతం కరోనా కష్ట కాలానికి ఉదాహరణ కూడా మన ముందు ఉంది. పేద మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల గురించి ఆందోళనలు వ్యక్తమవుతున్నప్పుడు, భారతదేశ విజయవంతమైన ప్రయత్నాలు అనేక దేశాలకు ప్రోత్సాహాన్ని మరియు సహకారాన్ని అందించాయి. నేడు భారతదేశ పాలనా నమూనా ప్రపంచంలోని అనేక దేశాలకు ఉదాహరణగా మారింది. కేవలం పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడడం అపూర్వమైనది. ప్రజాహిత సుపరిపాలన, ఆకాంక్షాత్మక జిల్లా, ఆకాంక్షాత్మక బ్లాక్ వంటి వినూత్న ప్రయోగాలు నేడు ప్రపంచంలో చర్చనీయాంశమవుతున్నాయి. పేదలకు సాధికారత కల్పించడం నుంచి లాస్ట్ మైల్ డెలివరీ వరకు సమాజంలోని చివరి వ్యక్తికి ప్రాధాన్యత ఇవ్వడానికి మేము చేసిన ప్రయత్నాలు ప్రపంచానికి స్ఫూర్తినిచ్చాయి. పేదల సాధికారతకు, పారదర్శకతను తీసుకురావడానికి, వారి హక్కులను పొందడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా ఉపయోగించవచ్చో భారతదేశం యొక్క డిజిటల్ ఇండియా ప్రచారం నేడు యావత్ ప్రపంచానికి ఒక



ఉదాహరణ. భారతదేశంలో, చౌక డేటా పేదలకు సమాచారం మరియు సేవలు అందుబాటులో ఉండేలా చూడటం ద్వారా సామాజిక సమానత్వ మాధ్యమంగా మారుతోంది. సాంకేతిక పరిజ్ఞానపు ఈ ప్రజాస్వామ్యీకరణను ప్రపంచం మొత్తం పరిశోధన కోణంలో చూస్తోంది, పెద్ద ప్రపంచ సంస్థలు మన నమూనా నుండి నేర్చుకోవాలని అనేక దేశాలకు సలహా ఇస్తున్నాయి.

నేడు, భారతదేశ పురోగతి మరియు భారతదేశ ఎదుగుదల భారతదేశానికి ఒక పెద్ద అవకాశం మాత్రమే కాదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మన తోటి దేశాలన్నింటికీ ఇది చారిత్రాత్మక సందర్భం. జీ-20 విజయం తర్వాత ప్రపంచ దేశాలు భారత్ పాత్రను మరింత గట్టిగా స్వీకరిస్తున్నాయి. నేడు భారతదేశం గ్లోబల్ సౌత్ కి బలమైన మరియు ముఖ్యమైన గొంతుకగా అంగీకరించబడుతోంది. భారత్ చొరవతో ఆఫ్రికా యూనియన్ జీ-20 గ్రూపులో భాగమైంది. ఇది అన్ని ఆఫ్రికా దేశాల భవిష్యత్తులో ఒక మలుపు అని రుజువైంది. మిత్రులారా, నవ భారతం యొక్క ఈ రూపం మనలో గర్వాన్ని, కీర్తిని నింపుతుంది, కానీ అదే సమయంలో, ఇది 140 కోట్ల మంది దేశ ప్రజలను వారి విధులను గ్రహించేలా చేస్తుంది. ఇప్పుడు ఒక్క క్షణం కూడా వృథా చేయకుండా పెద్ద పెద్ద బాధ్యతలు, పెద్ద లక్ష్యాల దిశగా అడుగులు వేయాలి. మనం కొత్త కలలు కనాలి. మన కలలను మన జీవితంగా మార్చుకోవాలి , ఆ కలలలోనే జీవించడం ప్రారంభించాలి. భారతదేశ అభివృద్ధిని మనం ప్రపంచ దృక్పథంతో చూడాలి, దీని కోసం భారతదేశం యొక్క అంతర్లీన సామర్థ్యాన్ని మనం అర్థం చేసుకోవడం అవసరం. భారతదేశ బలాబలాలను గుర్తించి బలోపేతం చేసి, ప్రపంచ ప్రయోజనాల దృష్ట్యా వాటిని సద్వినియోగం చేసుకోవాలి. నేటి ప్రపంచ పరిస్థితులలో, యువ దేశంగా భారతదేశ సామర్థ్యం మనకు చాలా సంతోషకరమైన యాదృచ్ఛికంతో ఆటు ఓ గొప్ప అవకాశం, ఇక్కడ నుండి మనం వెనక్కి తిరిగి చూడాల్సిన అవసరం లేదు. 21వ శతాబ్దపు ప్రపంచం భారత్ వైపు ఎంతో ఆశలతో చూస్తోంది. ప్రపంచ పరిస్థితుల్లో ముందుకు సాగాలంటే మనం కూడా అనేక మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. సంస్కరణల గురించి మన సంప్రదాయ ఆలోచనను కూడా మార్చుకోవాలి. భారతదేశం సంస్కరణను కేవలం ఆర్థిక మార్పులకు మాత్రమే పరిమితం చేయదు. జీవితంలోని ప్రతి రంగంలో సంస్కరణల దిశగా ముందుకు సాగాలి. మన సంస్కరణలు కూడా 2047 నాటి అభివృద్ధి చెందిన భారతదేశ తీర్మానానికి అనుగుణంగా ఉండాలి.

సంస్కరణ అనేది ఏ దేశానికీ ఏ ఒక్క ప్రక్రియ కాదని కూడా మనం అర్థం చేసుకోవాలి. అందుకే దేశం కోసం సంస్కరణ, పనితీరు, పరివర్తన అనే దార్శనికతను ముందుకు తెచ్చాను. సంస్కరణ బాధ్యత నాయకత్వంపై ఉంది. దాని ఆధారంగానే మన బ్యూరోక్రసీ పనిచేస్తుంది, ఆ తర్వాత ప్రజలు దానిలో చేరినప్పుడు, పరివర్తన జరుగుతుంది. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా మార్చడానికి, మనం శ్రేష్ఠతను మన ప్రధాన విలువగా మార్చుకోవాలి. వేగం, స్కేల్, స్కోప్ మరియు ప్రమాణాలు: మనం ఈ నాలుగు దిశలలో వేగంగా పని చేయాలి. మనం తయారీతో పాటు నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలి, జీరో డిఫెక్ట్–జీరో ఎఫెక్ట్ అనే మంత్రాన్ని అలవర్చుకోవాలి.

మిత్రులారా, భగవంతుడు మనకు భారత దేశంలో జన్మనిచ్చాడని ప్రతి క్షణం గర్వపడాలి. భారతదేశానికి సేవ చేయడానికి, దేశం శిఖరాగరానికి చేరే దాని ప్రయాణంలో మన వంతు పాత్రను పోషించడానికి దేవుడు మనల్ని ఎంచుకున్నాడు. ప్రాచీన విలువలను ఆధునిక రూపంలో అవలంబించడం ద్వారా మన వారసత్వాన్ని ఆధునిక పద్ధతిలో పునర్నిర్వచించాలి. ఒక దేశంగా మనం కాలం చెల్లిన ఆలోచనలను, నమ్మకాలను సంస్కరించుకోవాలి. వృత్తిపరమైన నిరాశావాదుల ఒత్తిడి నుండి మన సమాజాన్ని విముక్తి చేయాలి. ప్రతికూలత నుంచి విముక్తి అనేది విజయాన్ని సాధించే మొదటి మూలిక అని మనం గుర్తుంచుకోవాలి. సానుకూలత ఒడిలో మాత్రమే విజయం వర్ధిల్లుతుంది. భారతదేశం యొక్క అనంతమైన మరియు అమర శక్తిపై నా విశ్వాసం, గౌరవం నమ్మకం కూడా రోజురోజుకు పెరుగుతోంది. గత 10 సంవత్సరాలలో భారతదేశ, ఈ సామర్థ్యం మరింత పెరగడం నేను చూశాను, దీనిని మరింత అనుభూతి చెందాను. 20వ శతాబ్దపు నాలుగవ, ఐదవ దశకాన్ని మన స్వాతంత్ర్యం కోసం ఎలా ఉపయోగించుకున్నామో, అదే విధంగా 21వ శతాబ్దపు ఈ 25 సంవత్సరాలలో అభివృద్ధి చెందిన భారతదేశానికి పునాది వేయాలి. స్వాతంత్రోద్యమ సమయంలో దేశ ప్రజల ముందు త్యాగాల కాలం ఉండేది. ఈ రోజు త్యాగానికి సమయం కాదు, నిరంతర సహకారం కోసం. వచ్చే 50 ఏళ్లను దేశం కోసం మాత్రమే అంకితం చేయాలని స్వామి వివేకానంద 1897లో చెప్పారు. ఆయన పిలుపునిచ్చిన తర్వాత సరిగ్గా 50 ఏళ్ల తర్వాత 1947లో భారత్ కు స్వాతంత్ర్యం వచ్చింది. అలాంటి సువర్ణావకాశం ఈ రోజు మనకు లభించింది. రాబోయే 25 ఏళ్లను జాతికి అంకితం చేద్దాం. రాబోయే తరాలకు, రాబోయే శతాబ్దాలకు నవభారతానికి బలమైన పునాదిగా మన ఈ ప్రయత్నాలు చిరస్థాయిగా నిలిచిపోతాయి. దేశ శక్తిని చూస్తుంటే లక్ష్యం ఎంతో దూరంలో లేదని చెప్పగలను. వేగంగా అడుగులు వేద్దాం... అందరం కలిసి ముందుకు సాగి భారత్ ను అభివృద్ధి చేద్దాం.